మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి- మంచిర్యాల- కొమురంభీమ్

బుధవారం 3 జనవరి | 2018 | పేజీలు : 16





భూసేకరణకు కావాల్సిన నిధుల వివరాలు పంపండి

రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషి

వివరాలు 2 లో



పంజా విసురుతున్న చలి

చలి.. బాబోయ్...చలి...!

పెరుగుతున్న తీవ్రత

గజ....గజా....వణుకుతున్న ప్రజలు

ప్రత్యామ్నాయాలపై పరుగులు

2 లో



ఉన్నోడికోన్యాయం..

లేనోడికోన్యాయం!

- మున్సిపల్ అధికారుల ఇష్టారాజ్యం!
- కాసులు ఇస్తేనే కట్టడాలు షురూ..
- ఒక్కో అంతస్తుకు ఒక్కో లెక్కా..

మంచిర్యాల ప్రతినిధి (మనం న్యూస్) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బల్దియా అధికారులు తమ ఇష్టారాజ్యంగా ఇండ్ల నిర్మాణాల కోసం అనుమతులిస్తూ ఉన్నోడికి ఒక న్యాయం, లేనోడికి ఒక న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, దిగువ స్థాయి అధికారులు కాసులు ఇస్తేనే కట్టడాలకు అనుమతులు ఇస్తున్నట్లు సమచారాం. ఉత్తమ మున్సిపాలిటిగా పేరుగాంచిన మున్సిపాలిటి మిగతా 2లో...

రాజన్న క్షేత్రంలో

'వీఐపీ' దోపిడీ

- పీఆర్వో పేరిట భక్తుల వద్ద దోపిడీ..?
- వీఐపీ, వీవీఐపీ సిఫార్సు లేఖల పేరిట ధనార్జన
- ఆలయంలో ఓ జూనియర్ అసిస్టెంట్ అక్రమార్జన..?
- హైదరాబాద్ భక్తుడు ఈవోకు ఫిర్యాదు.. ఫలితం శూన్యం
- ధనార్జనే ధ్యేయంగా ఆలయ జూనియర్ అసిస్టెంట్
- ఏసీబీ ముందు జూనియర్ అసిస్టెంట్ చిట్టా
- త్వరలోనే ఏసీబీ, విజిలెన్స్ దాడులు చేసే అవకాశం



9 లో



2 లో

కష్టపడి పని చేస్తేనే

లక్ష్యాన్ని చేరుకుంటాం

ఇంఛార్జి కలెక్టర్ కర్ణన్

మధ్యాహ్నాభోజన వంట సిబ్బంది

వేతనాలు పెంచండి



- పార్లమెంట్ సమావేశాల్లో కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్
- దేశ వ్యాప్తంగా ఉన్న 25లక్షల మంది మధ్యాహ్నాభోజన వంట సిబ్బంది

వివరాలు 8 లో

కష్టపడి పని చేస్తేనే లక్ష్యాన్ని చేరుకుంటాం



పెద్దపల్లి ప్రతినిధి,మనం న్యూస్ః ప్రభుత్వ పథకాల అమలులో లక్ష్యాన్ని చేరుకోవాలంటే అధికారులు కష్టపడి పనిచేయాలని పెద్దపల్లి జిల్లా ఇంచార్జి కలెక్టర్ కర్ణన్ అన్నారు.పెద్దపల్లి జిల్లా ఇంచార్జి కలెక్టర్‌గా ఆయన మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులు పరిచయ కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు చేరినప్పుడే అధికారులు నిజమైన ప్రజాసేవ చేసినట్టవుతుందన్నారు.వివిధ పనుల కోసం వచ్చే ప్రజలను అధికారులు మర్యాద పూర్వకంగా,చిరునవ్వుతో స్వాగతించాలన్నారు. అధికారులు తమ ఆరోగ్యాలను జాగ్రత్తగా కాపాడుకొంటూ వారి కుటుంబాలకు తగిన సమాయమిచ్చి గడుపాలన్నారు.వ్యక్తిగత జీవితాన్ని,ఉద్యోగ బాధ్యతలను సమానంగా భావించి విధులు నిర్వహించాలన్నారు.జిల్లాలో అనుభవం కలిగి అధికారులున్నారని,ప్రభుత్వ ఆశయాలకు అనుగునంగా పనిచేస్తూ జిల్లాను అభివృద్ధి బాటలో నడుపాలన్నారు.జిల్లాలో రైతులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా యాసంగ పంట కార్యచరణ రూపొందించి పని చేయాలన్నారు.జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ పద్మయ్య,ఆర్డిఓ ఆశోక్‌కుమార్,జిల్లా అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

భూసేకరణకు కావాల్సిన విధుల వివరాలు పంపిండి

కరీంనగర్ బ్యూరో, మనం న్యూస్: భూ సేకరణకు కావాల్సిన నిధులు వివరాలను నిర్ణీత నమూనా ఫారాలలో బుధవారం సాయంత్రంలోగా తెలపాలని రాష్ట్ర నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్కె జోషి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. విడియోకాన్ఫరెన్సులో కలెక్టర్లు, నీటి పారుదలశాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాల వారిగా ప్రాజెక్టులకు కెటాయించిన నిధులు, ఖర్చులు, మిగులు, కావాల్సిన నిధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రోఫార్మా-1 ద్వారా జిల్లాలకు మంజూరైన నిధులు, ప్రోఫార్మీ-2 ద్వారా ప్రాజెక్టుల వారిగా నివేధిక, ప్రోఫార్మా-3 ద్వారా యూటిలైజేషన్ సర్టిఫికెట్లను అప్‌డేట చేసి పంపాలని ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, ఎస్సారెస్పీ ఇంజనీర్లు, ఆర్డీవో రాజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం రాదనే బెంగతో యువకుడి ఆత్మహత్య

మానకొండూర్ (మనం న్యూస్)ః ప్రభుత్వ ఉద్యోగం రాదనే బెంగతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఖాదరగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక సీఐ కోటేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం సీత శివకుమార్ (25) డిగ్రీ పూర్తి చేశాడు. ఉద్యోగం వచ్చే అవకాశాలు లేవని మనస్తాపం చెందిన శివకుమార్ శనివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి రాధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు


మానకొండూర్ (మనం న్యూస్)ః మండంలోని లక్ష్మీపూర్ గ్రామంలో మంగళవారం మండల పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. గ్రామంలోని 214 ఆవులు, 345 గేదెలుకు గాలికుంటూ వ్యాధి టీకాలు వేసినట్లు పశువైద్యసిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఉపసర్పంచ్ అశోక్, సిబ్బంది అభిషేక్‌రెడ్డి, విజయలక్ష్మి, నాగేందర్‌సింగ్‌లు పాల్గొన్నారు.



ఉన్నోడికోన్యాయం.. లేనోడికోన్యాయం!

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో ద్వితీయ శ్రేణి అధికారులు అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 2016వ సంత్సరంలో కొంత మంది అవినీతి అధికారులపై ఆరోపణలు వచ్చాయని, అవి తారా స్థాయికి చేరి వారిని స్థాన చలనం కూడా చేయడం జరిగిందని, అక్కడితో ఆగకుండా దిన దినం కాసుల కోసం మున్సిపాలిటి అధికారులు పేదోడిపై పడి జనిగళ్ళ రక్తం పీల్చుకుంటున్నారనే వాదనలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. పట్టణంలోని పలు ఏరియాలలో విద్యుత్ తీగలు సాకుతో కట్టడాలను కూల్చడానికి సిద్ధమైన అధికారి ఇంటి యాజమాని కాసులు ఇవ్వకపోవడంతో కావాలుసుకోని అనుమతులు ఇవ్వకపోవడం దీనికి నిదర్శనమని వాపోతున్నారు. ఒక్కో అంతస్తుకు ఒక్కో లెక్కా అనే తీరున మున్సిపల్ అధికారులు తమ దందాను కొనసాగిస్తూ, ఉన్నడోకి ఒక న్యాయం, లేనోడికి ఒక న్యాయం వ్యవహరించడం పట్ల స్థానికులు మండిపడుతున్నారు. ఇదే విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులకు సంప్రదిస్తే తనకు కొంత మాములు చెలిస్తేనే అనుమతులు లభిస్తాయంటూ, ఉన్నతాధికారులకు కొంత ముట్టజెప్పాల్సిందే అన్న చందంగా మాట్లాడడం విడ్డురంగా ఉందని కాలనీవాసులు ఆశ్చర్యపోతున్నారు.





కంచే చేలు మేసే విధంగా కాపాడాల్సినా ప్రజాప్రతినిధులే కాసుల కోసం కాల్చుక తినడంపై కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే ఏరియాకు చెందిన ప్రజాప్రతినిధి ఇంటి నిర్మాణం కోసం విద్యుత్ తీగలు అడ్డు వచ్చానా సరే అనుమతులకు మాత్రం అడ్డులేదు. అంటే వారి తీరు వారి అవినీతికి అద్దం పట్టె విధంగా ఉందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు. ఒక ఇంటిని కూల్చాలన్నా చట్టరిత్యా ముందస్తు సమాచారం జారీ చేసి, తదనంతరం ఇంటి యాజమానితో సంప్రదించిన అనంతరమే అవకతవకలు ఉన్నట్లయితే, నిజనిర్ధారణ చేసిన తరువాతనే ఇంటిని కుల్చాలని, అవేమీ తమకు పట్టనట్లు ఒకే రోజు మూడు నోటీసులు ఇచ్చి, ఆదే రోజు ఇంటిని కూల్చడంపై అంతర్యాయం ఏమీటో అర్థం చేసుకోవాలని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మంచిర్యాలలో జరుగుతున్న అవకతవకలపై దిగువస్థాయి అధికారులు చేస్తున్నా అవినీతి మాముళ్లపై దృష్టి సారించి, పేదోడికి అండగా ఉండి, బల్దియా అభివృద్ధితో పాటు, మున్సిపాలిటికి గత వైభవం తీసుకరావాలని పలువురు కోరుతున్నారు.

పంజా విసురుతున్న చలి

గోదావరిఖని, జనవరి 02, మనంన్యూస్ ః చలికి ప్రజలు గజ...గజ వణికి పోతున్నారు. చలి తీవ్రత పెగడంతో ఉదయం పాఠశాలలకు, కళాశాలలకు వేళ్లే విద్యార్థులు, వృద్దులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. కోద్ది రోజులుగా చలి తీవ్రత ఉన్నా కేవలం రాత్రి సమయాలకే పరిమితంగా అందుకు బిన్నంగా పగటి వేళ్లాల్లో కూడా చలి తీవ్రత తగ్గడం లేదు. దింతో ఉదయం కళాశాలలకు, పాఠశాలలకు వేళ్లే విద్యార్థులు,వృద్దులు బయటకు వేళ్లాలంటేనే బయపడే పరిస్థితులు నెలకోన్నాయి. దింతో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. మరోవైపు మారిన వాతవరణ పరిస్థితులు వ్యాధులకు అనుకులంగా మారుతున్నాయి. ముఖ్యంగా వృద్దులు ఇతర ప్రజలకు శ్యాసకోస సంబంధిత వ్యాధిగ్రస్థుల్లో చలి కలవరం రేపుతుంది. ఈ చలిగాలుల ప్రభావం ఆక్యారంగపైనా ప్రభావం చూపిస్తోంది. ఈ చలిగాలులు ప్రజానీకంలో బయన్ని పుట్టిస్తుంది. శీతకాలం ప్రాంభం నుండే ప్రజలను చలి వణికిస్తోంది. ఈ చలితో ప్రజలు పలు సమస్యలను ఎదుర్కోంటున్నారు. ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే పట్టణాలు రాత్రి ఉదయం సమయంలో జనసంచారం లేకుండా బోసిపోతున్నాయి. వివిధ ప్రాంతాలకు ప్రయణించే వారి సంఖ్య తగ్గిపోయింది. తప్పనీసరి పరిస్థితి అయితే తప్ప ఎవరు ప్రయణాలు చేయడానికి ప్రజలు సహాయం చేయడం లేదు. ప్రస్తుతం ఈ చలితో వ్యాపారాలు చేసుకునే వారితో పాటు వివిధ వ్యాపారులకు. రైతులకు, చిన్న చితక వ్యాపారులకు పలు రంగాల వారి పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. అంతే కాకుండా పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రత్యేక తరగుతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో దూరప్రాంతాల నుండి విద్యా సంస్థలకు వేళ్లే విద్యార్థులు చలితో విద్యా సంస్థలకు సైతం వేళ్లడం లేదు. ఇక గృహిణిల పరిస్థితి గురించి వేరే చేప్పల్సిన అవసరమే లేదు. ఉదయం లేచినప్పటి నుండి రాత్రి వరకు పిల్లలను పాఠశాలలకు తయారు చేయడం, ఇంటి పనులు చేయడం వంటివి పనులు చేసుకోవడంలో చలి తీవ్రతతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోంటున్నారు. క మంచు తీవ్రత నేపథ్యంలో అనారోగ్యాలతో బారినపడే వారి సంఖ్య రోజురోజుకి పెరిగిపోతుంది. దింతో ఆస్పత్రులల రోగుల సంఖ్య పెరుగుతుంది. చిన్నారులు, వృద్దులకు ఆరోగ్య సమస్యలు మరింతగా పెరుగుతున్నాయి. కాలుష్య ప్రభావంతో చర్మం పోడిబారిపోతుందని పలువురు వైద్యులు తెలుపుతున్నారు. ఇక వృద్దులు శ్యాసకోసవ్యాదులతో పాటు గుండెపోటు అధికంగా ఉంటుందని గర్భిణీలకైతే మరింత ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని పలువురు వైద్యులు సూచిస్తున్నారు. ప్రసుత్తం ఈ సీజన్‌లో అప్రమత్తంగా ఉండాలని పలువురు సూచిస్తున్నారు. చలి కాలం విడుదలయ్యే కాలుష్య కారకాలు తీవ్ర అనారోగ్యాలకు కారణామావుతుంది. దింతో షటర్స్‌తో పాటు ఇతర వాటిపై ప్రజలు ఆదారపడాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.

ప్రజలకు నాణ్యామైన సేవలందించాలి

హుజూరాబాద్ రూరల్, మనంన్యూస్ ః ప్రజలకు పోలీసులు నాణ్యమైన సేవలందించాలని హుజూరాబాద్ రూరల్ సిఐ రవి కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సురక్షిత తెలంగాణ కోసం ఏర్పాటు చేసిన లక్ష్యాలపై పోలీసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల నమ్మకాన్ని చూరగొనాలని, విశ్వసనీయతను పెంచుకోవాలన్నారు. నేరాల నమోదు అనంతరం నేరస్తులను గుర్తించి వేగంగా దర్యాప్తు చేసి శిక్ష పడేలా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవస్థీకృత నిర్మాణం చేపట్టాలని సూచించారు. వృత్యాంతర నైపుణ్యాభివృద్ధి చెందాలని, సాంకేతికతను అందిపుచ్చుకొని, శాంతి భద్రతలను కాపాడడంలో ప్రజలను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిర్వాహణ విధానాల్లో ఇంటిగ్రేటెడ్ ఇంటలిజెన్స్ అమలు చేయాలని నివాస ప్రాంతాలు, దుకాణ సమూదాయాల్లో కనీస భద్రత ప్రమాణాలు పాటించడంతో పాటు సిసి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, ఎఎస్ఐ మధునయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

మానకొండూర్ (మనం న్యూస్)ః ఇటీవల మానకొండూర్ నూతన సీఐగా బిల్లా కోటేశ్వర్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో మర్యాద పూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఐని కలిసిన వారిలో ముంజంపల్లి సర్పంచ్ నందగిరిగిరి రవీంద్రాచారి, మియ్యాపురం లక్ష్మణాచారి, నందగిరి బలరామ్, నందగిరి శ్రీనివాస్, బ్రహ్మం,రత్తయ్య, రమేష్ తదితరులున్నారు.

కేసీఆర్ నిరంతర కృషితోనే

రైతులకు 24గంటల విద్యుత్

- ముత్తారం మండలం టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతుపెద్ది కిషన్‌రెడ్డి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

ముత్తారం,జనవరి01,మనంన్యూస్ : కేసీఆర్ నిరంత కృషితోనే తెలంగాణ లో రైతులకు నిరంతర విద్యుత్ అందుతుందని ముత్తారం మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పోతెపెద్ది కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మంగళ వారం ఓడేడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ... కేసీఆర్ రైతులకు 24గంటల విద్యుత్ అందించే దుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యమని.. తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దా దానికి ఎన్నో సంక్షేమ పథకా లను ప్రవేశపెడుతున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ వస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే నక్సలైట్లు పెరుగుతారని టీఆర్ఎస్ పార్టీ పై కొందరు నాయకులు ఎన్నో ఆరోపణలు చేసారని అన్నారు. ఇతర రాష్ట్రలకు దీటుగా తెలంగాణలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. తెలంగాణలో రైతులకు కేసీఆర్ ఆదర్శం అని పేర్కొ న్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు చేయలేని పనులను తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్నారని ఉమ్మడి రాష్ట్రంలో కరెంట్ లేక పరిశ్రమలు మూ తపడిన రోజులు ఉన్నాయని తెలిపారు. కరెంట్ కోతతో ప్రజలు రోడ్లు ఎక్కిన సంఘనలు మరెన్నో ఉన్నాయని తెలిపారు. తెలంగాణలో రైతులకు 24 గంటల కరెంట్‌తో పాటు సాగునీరు అందించి రైతులను రైతే రారాజుగా చూడాలన్నది కేసీఆర్ లక్ష్యమని పేర్కొన్నారు.

ఆదరణలో జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్నదృశ్యం

రాంమందిర్ఏరియా,జనవరి 02,మనంన్యూస్ : గోదావరిఖని ఆర్‌సిఓ క్లబ్ సమీపంలోఉన్న ఆదరణ నిస్సహాయ పిల్లల ఆశ్రమంలో మంగళవారం యైటింక్లయిన్ కాలనీకి చెందిన మంద శ్రీనివాస్‌రెడ్డి, సరిత దంపతుల కుమారుడు రవిచందర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భం గా పిల్లల మధ్యలో కేక్ కట్ చేసి పంపిణీ చేసారు. అనంతరం చలి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఆశ్రమంలోని పిల్లలకు రగ్గులు, స్వీట్లు, పండ్లు తదితర వాటిని పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇలా పిల్లల మధ్య పుట్టిన రోజు వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఇలా ప్రతి జన్మదినం సందర్భంగా తనవంతుగా సహాయసహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు ప్రవీణ్, కిషోర్, సురేందర్,ఆశ్రమ నిర్వాహకులు ఈవి లక్ష్మి, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి ప్రజా ఉద్యమాల దిక్సూచి ఏ.బి బర్ధన్

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వై,గట్టయ్య


చిత్ర పటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

గోదావరిఖని, జనవరి 02, మనంన్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఏ.బి బర్ధన్ రెండవ వర్ధంతిని గోదావరిఖని బాస్కర్ రావు భవన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు వై,గట్టయ్య ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బెంగాల్‌లో జన్మించినప్పటికి మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో కార్మిక ఉద్యమాలు నిర్వహిస్తు అనేక కార్మిక సంఘాలను నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. కార్మికులంతా కలిసి మహరాష్ట్రలో 20 లక్షల చెక్కుని ఇస్తే దానిని ప్రభుత్వ పాఠశాలకు విరళంగా ఇచ్చిన మహోన్నత వ్యక్తి అని కోనియాడారు. భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మూడు పర్యాయలు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమాలు నిర్మించిన నాయకులు అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి గోసిక మోహన్, సమాయ కార్యదర్శి తాళ్లపల్లి మల్లయ్య, నాయకులు మామిడి ఆగయ్య, కనుకయ్య, కనకరాజ్, మార్కపూరి సూర్య, రమేష్, వెంకటరెడ్డి, రామస్వామి, అనురాజ్, తదితరులు పాల్గొన్నారు.

సౌత్ అసియన్ ఇంటర్ నేషనల్ కరాటే పోటీలలో ఖని విద్యార్థులు

గోదావరిఖని,జనవరి 02,మనంన్యూస్ : ముడవ అసియన్ ఇంటర్ నేషనల్ కరాటే,కిక్ బాక్సింగ్ చాంపియన్ షిప్-2017 ఢిల్లిలో ఇండోర్ స్టేడియంలో టోర్నమెంట్ జరిగింది. ఈ పోటీలలో నేపాల్, శ్రీలంక, బంగ్లాదేశ్ బుటాన్ నుండి దాదాపు 2000 మంది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారని ఇందులో ఇండియాలోని అన్ని రాష్ట్రలతో పాటుగా తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లా రామగుండం కార్పోరేషన్ విద్యార్థులు 10 మంది పాల్గొన్నారని మాస్టర్ రాజేశంప్రెసిడెంట్ చాఫ్ ఎగ్జామీనర్ మంగళవారం తెలిపారు. ఈ పోటీలలో కుంగ్, ఫూ, తదితర వాటిలో ఆరుగురు విద్యార్థులు గెలుపొందారని వారిని రామగుండం సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో యం. రాజేశం, రాములు, కుమార్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ


ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

కోరుట్ల, మనం న్యూస్:కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం నూతన సంవత్సరం పురస్కరించుకొని గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలు గత నెల కేసీఆర్ కిట్‌కు ఆకర్షితులై 119మంది ఆపరేషన్లు అయ్యాయి. కాగా ఈ నెలలో రోగులకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుండోజి మహేశ్వరి, గ్రంథాలయ కమిటీ చైర్మన్ రేగుల భూమానందం, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ శ్రీలక్ష్మీ, మంచాల పద్మ, చింతకింద లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

కబ్జాకు గురవుతున్న చెరువులు, కుంటలను కాపాడాలి


ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

కోరుట్ల, మనంన్యూస్: పట్టణంలో కబ్జాకు గురవుతున్న కబ్జాలకు గురవుతు న్న చెరువులు, కుంటలు కాపాలడాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భం గా చెరువులు కుంటలు కబ్జాకు గురవుతున్నాయని వాటిని సర్వే చేయించి హద్దులు నిర్ణయించి వాటిని కాపాడాలన్నారు. అలాగే చేపల మార్కెట్ డ్రైనేజీ, నీటి వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అర్గుల భూమ య్య, ఇల్లుటపు ఎర్రయ్య, పల్లికొండ ప్రసాద్, శివకుమార్, దేవదాస్, నారాయణ, జలందర్, రమేష్, భూమయ్యలు పాల్గొన్నారు.

పశువుల పాకకు భూమిపూజ


భూమిపూజ చేస్తున్న దృశ్యం

కోరుట్ల రూరల్, మనం న్యూస్:కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం పశువుల పాకకు, ఫారం పండ్‌లకు మంగళవారం ఎంపీడీవో గంగుల సంతోష్‌కుమార్ భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం పెడుతున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాస భూమయ్య, ఉప సర్పంచ్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కోరుట్ల, మనంన్యూస్:పట్టణంలోని ప్రజాహిత ఈశ్వరీయ బ్రహ్మకుమారి గీత, ప్రెస్‌క్లబ్ ముక్కెర చంద్రశేఖర్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భం గా పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజాహిత ఈశ్వరీయ బ్రహ్మకుమారి మాట్లాడుతూ ఈ సంస్థ ఆధ్వర్యంలో ముున్ముందు కార్యక్రమాలు ఇలాం టివి ఎన్నో చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లి ఖార్జున్, సలీం ఫారూఖీ, నవీన్, రమేష్, రాజరమేష్, జిల్లా శ్రీను,హైమద్, చిరంజీవి, సంతోష్‌లు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరందించాలని ధర్నా

వెల్గటూర్, జనవరి 02 (మనం న్యూస్): మండలంలోని రాజారాంపల్లి, గుల్లకోట, చెర్లపల్లి, ఎండపల్లి, కొండాపూర్, అంబారిపేట, ఆత్మకూర్, జగదేవ్‌పేట గ్రామాలకు సాగునీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని డిమాండ్‌చేస్తూ బిజేపీ నాయకులు రాజారాంపల్లిలో మంగళవారం మహాధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ డి 83/ఎ ద్వారా చివరి ఆయకట్టు గ్రామాలకు సాగునీటిని సరఫరాచేయాలన్నారు.డి83/డి ద్వారా రాజారాంపల్లి, ఎండపల్లి, కొత్తపేట, పడకల్, పాతగూడూర్, కప్పారావుపపేట, శాఖాపూర్ గ్రామాల చివరి ఆయకట్టుకు నీరందించాలని డిమాండ్ చేశారు.ఈ ఆయకట్టు కింద సుమారు 1000 మంది రైతులు ఉన్నారని వారందరికి సాగు నీరందించాల్సిన భాధ్యత ప్రభుత్వానిది కాదా అని వారు ప్రశ్నించారు. ఈ మహాధర్నాలో 200 మంది పాల్గొని సుమారు గంటసేపు రాకపోకలను స్తంబింపజేశారు.ఈకార్యక్రమంలో కన్నం అంజయ్య, మారం జలందర్, కొమ్ము రాంబాబు, తిరుమలాచారి, బైకాని రవీందర్, అమ్ముల నరేష్ రెడ్డి, తిరుపతి, మల్లారెడ్డి, ప్రణీత్‌రెడ్డి, రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



నిరసన తెలుతుపుతున్న దృశ్యం

కోరుట్ల, మనంన్యూస్:కోరుట్ల పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయవాదులు మంగళవారం విధులు బహిష్కరించారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కోరుట్ల కోర్టు కింద రాయికల్‌ను జగిత్యాలకు మార్చడాన్ని నిరసిస్తూ న్యాయవాదులందరూ విధులు బహిస్కరించారు. ఈ విధులను శుక్రవారం వరకు కొనసాగిస్తున్నట్లు అధ్యక్షులు తన్నూరి శ్రీనివాస్‌రావు తెలిపారు. గత కొన్ని రోజుల నుండి కోరుట్ల కోర్టు కింద రాయికల్‌ను దానికి జగిత్యాలకు చేర్చడం సరియైనది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి కట్కం రాజేంద్రప్రసాద్, న్యాయవాదులు బోయిని సత్యం, చెన్న విశ్వనాథం, చాపకిశోర్, బైరి విజయ్, మచ్చ వెంకటరమణ మూర్తి,శ్రీనివాస్, భీమనాతి రఘు, అశోక్, అంజనేయులు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

స్థాయికి మించి మాట్లాడటం మద్దెల రాజయ్యకు తగదు

- టీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ పల్లె రాము

ముత్తారం,జనవరి 02, మనంన్యూస్ ః చిరు ఉద్యోగం చేసుకునే మద్దెల రాజయ్య తన హద్దులు మిరి మాట్లాడటం తనకు తగదని టీఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ పల్లె రాము మంగళవారం ఒక ప్రకటనలో అన్నారు. సీనియర్ నాయకులను విమర్శించే హక్కు కాని హోదా లేదని, ఆమయకపు కార్యదర్శి అని తనను మచ్చిక చేసుకునే విధంగా మాట్లాడటం విడ్డురమని ఏ ప్రభుత్వ ఉద్యోగికి అయిన వారికి ఉద్యోగ నిబంధనలు ఎలా చేయలో తెలుసు అని అన్నారు. విధులకు ఆంటకం కలిగించినందుకే నీపై కేసు పెట్టారని దినిలో టీఆర్ఎస్ నాయకుల ప్రమేయం లేదని గుర్తుపెట్టుకోవాలని ఎద్దేవ చేసారు. మరోసారి ఇలాంటి ఆరోపణాలు చేస్తే ఉరుకులేని లేదని రాజీనామ చేసి గెలవడానికి తాము సిద్దం అని, దినికి మీ నాయకుడు సిద్దమేనా అని ఒక ప్రకటనలో పల్లె రాము ప్రశ్నించారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపిక



ధర్మారం, మనం న్యూస్:జిల్లా స్థాయి అథ్లెటిక్‌లో పోటీలకు ధర్మారం ప్రభుత్వ పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థినిలు అంజలి,ఎ సల్మాలు ఎంపికయ్యారు.అక్టోబర్ 28న జరగిన లాంగ్ జంప్,60 మీటర్ల పరుగు పందెంలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.ఈ నెల 8,9వ తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో జరుగనున్న పోటీలలో ఇరువురు పాల్గొననున్నారని ప్రధానోపాధ్యాయురాలు చాయాదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థినిలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో సౌజన్య, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

అక్రమ పట్టాలు నీలిపివేయాలని

గ్రామస్థుల రిలే నిరాహా రదీక్షలు

రామగుండం,జనవరి 02,మనంన్యూస్ ః రాయదండి గ్రామం అంతర్గం మండలం పెద్దపల్లి జిల్లాలోని శ్రీచిలుకల రామేశ్వరాలయం, శ్రీ భక్త అంజనేయస్వామి దేవాలయ భూముల అక్రమ పట్టాలు నీలిపివేయాలని దేవాలయం పేరుమీద పట్టలను చేయాలని గత కోన్ని నెలలుగా అధికారుల చూట్టు తిరుగుతున్న దేవాదాయశాఖ, రెవిన్యూ శాఖ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వేధన వ్యక్తం చేసారు. ఈ సందర్బంగా గ్రామంలో మంగళవారం రిలే నిరహార దిక్షలను ప్రారంబించారు. ఈ సందర్బంగా పలువురు బాద్యులు మాట్లాడుతూ.. దేవాదాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారుల చూట్టు తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదని అన్నారు. సమగ్ర భూసర్వే గతంలో జరిగినప్పటికి పట్టించుకోకపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆవేధన వ్యక్తం చేసారు. అంతేకాకుండా యంఆర్‌ఓ చూట్టు తిరిగిన ఫలితం లేకుండా పోయిందని దేవాలయం పేరుమీద ఉన్న 26కరాల భూమి అక్రమ పట్ట నీలిపివేయాలని రిలే నిరహార దిక్షలు ప్రారంభించారు. దినిపై యంఆర్‌ఓను కలిస్తే దేవాఇదాయశాఖ పేరు చేప్పుతున్నారని, దేవాదాయశాఖను సంప్రదిస్తే యంఆర్‌ఓ పేరు చేప్పుతున్నారని గ్రామస్థులు ఆగ్రహాం వ్యక్తం చేసారు. వెంటనే అక్రమ పట్టాలు నిలిపివేసి దేవాలయం పేరుమీద పట్ట చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేసారు. ఈ రిలే దిక్షలలో యాచ్చ రాయమల్లమ్మ, పల్లికొండ లస్మమ్మ, గమ్ముల నర్సమ్మ, ధర్మజి రాజయ్య, గుమ్ముల రాయలింగు,గుమ్ముల రాజయ్య, కోలిపాక బాగలక్ష్మి, గుమ్ముల హన్మంతు, వసంత, లక్ష్మి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.



రిలే దిక్షలో పాల్గొన్న గ్రామ ప్రజలు

ఘనంగా సంతుకబీర్ 500 వ వర్ధంతి వేడుకలు



చిత్రపటానికి పూలమాల వేస్తున్న దృశ్యం

గోదావరిఖని,జనవరి 01, మనంన్యూస్ ః సామాజక ఉద్యమ స్ఫూర్తి ప్రదాత డా, బీఆర్ అంబేద్కర్ గురువు సంతుకబీర్ 500వ వర్ధంతిని పురస్కరించుకోని మంగళవారం గోదావరిఖని మున్సిపాల్ కార్యలయం సమీపంలో ఉన్న తెలంగాణ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ అంబేద్కర్ బవన నిర్మాణ కమిటి చారిటెబుల్ ట్రస్ట్, తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సంతుకబీర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు. ఈ సందర్బంగా పలువురు బాద్యులు మాట్లాడుతూ... సామాజిక పరివర్తన ఎస్‌సి, ఎస్టీ బీసి మైనార్టీలతో పాటు అన్ని కులాలలో సాంస్కృతిక ఉద్యమాన్ని కోనసాగించి చైతన్యం తీసుకవచ్చిన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సంతుకబీర్ అని ఆయన సేవలను వారు కోనియాడారు. సంతుకబీర్ ఆశయాలను కోనసాగించాలని పిలుపునిచ్చారు. ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగారపు రామస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్ మైస రాజేష్,తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంకూరి మధు, సింగరేణి ఎస్సి ఎస్టీ ఎంప్లాయిస్ వెలఫ్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కమిటీ జనరల్ సెక్రటరి నాగేశ్వర్‌రావు, డిప్యూటి జనరల్ సెక్రటరి చంద్రమౌళి, సదానందం, మహరాజ్, టీబీజీకేఎస్ ఆర్జీ-1 నాయకులు వడ్డేపల్లి శంకర్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటి చారిటెబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్‌లు మహేందర్, శశిభూషన్, కాంపెల్లి సతీష్, రాజేశం, కలవల శంకర్, అల్లి గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై మీట్ యువర్ జీయం

గోదావరిఖని, జనవరి 02,మనంన్యూస్ ః రామగుండం ఏరియా-1లో పని చేస్తున్న ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు ప్రతి నెల నిర్వహించే మీట్ యువర్ జీయం కార్యక్రమంలో భాగంగా మంగళవారం జీయం కార్యలయంలో మీట్ యువర్ జీయం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 12 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోగా వారి సమస్యలను ఆర్జీ-1 జీయం వి. విజయపాల్ రెడ్డి పరిశీలించి ఆయా అధికారులు, వివిధ శాఖల అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్‌ఓటు జీయం సుధాకర్‌రెడ్డి, డిజియం పర్సనల్ హనుమంతరావు, ఎజియం (ఇఅండ్‌యం) ఇంజనీర్ ప్రసాద్‌రావు, డిజియం సివిల్ నవీన్, ఏజెంట్ మనోహార్,డిజియ ఏరియా వర్క్ షాప్ శేషుకుమార్, సీనియర్ పివో గంగాధర్, వీరారెడ్డి, సంక్షమధికారులు శ్రీనివాస్, సారంగపాణి, కిరణ్‌కుమార్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న జీయం

విద్యార్థులకు 'గోరుముద్ద'



గోరుముద్ద కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

గాంభీరావుపేట, మనం న్యూస్: గాంభీరావుపేట మండల కేంద్రంలోని బాలికల పాఠశాలలో గోరుముద్ద కార్యక్రమం ప్రారంభించారు. ఈ గోరుముద్ద కార్యక్రమం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సంద ర్భంగా ఆర్డీవో పాండురంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఎకగ్రతకు, మంచి ఫలి తాలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇవో కాధకిషన్, ఎంపి డివో సురేందర్‌రెడ్డి, ఎంఈవో బంతిలాల్, తాహసీత్దార్ గంగాధర్, జడ్పీటీసీ మల్లుగారి పద్మ,ఎంపిపి గంగసాయవ్వ, గ్రామసర్పంచి పాపగారి భూలక్ష్మి, కోఆప్సన్ మహబూబ్‌అలీ, టిఆర్ఎస్ యమండల అధ్యక్షుడు లింగన్నగారి దయాకర్‌రావు, పాఠశాలహెచ్‌ఎం మల్లుగారి నర్సాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల పట్ల

మొసలికన్నీరు కారుస్తున్న జీవన్‌రెడ్డి



కరీంనగర్,మనం న్యూస్ః జగిత్యాల ఎమ్మెల్యే,సిఎల్పి ఉపనేత జీవన్‌రెడ్డి రైతుల పట్ల మొసలికన్నీరు కారుస్తు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారని ఆయన అబద్దాలు,ఆవస్థవాలు మాట్లాడుతున్నారని టిఆర్ఎస్ నాయకులు,కార్పోరేటర్ వై.సునిల్‌రావు అన్నారు.మంగళవారం నాడు స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేకర్లతో మాట్లాడుతూ రైతుబంద్ పథకం అందుబాటులో లేదని,రైతులకు గిట్టుబాటుదరలేదనివిమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు.ప్రస్తుతం రైతులకు గిట్టుబాటు దర లబిస్తున్నందున రైతుబంద్ పథకంపట్ల రైతులు మోగ్గ చూపడంలేదని దాని పట్ల విముఖంగాఉన్నారన్నారు.ప్రభుత్వం రైతులకు మద్దతు దరకల్పించడంవల్ల రైతులు ప్రభుత్వం పట్ల విశ్వాసం తొ ఉన్నారని తెలిపారు. కాకపోతె పంటలకు తెగుల్లు సోకడంవల్ల దిగుబడి తగ్గి రైతులు ఆందోళన పడవలసి వస్తుందన్నారు. గతంలొ కాంగ్రెస్ పార్టి చేయని పనిని టిఆర్‌స్ ప్రభు త్వం నిరంతర విద్యుత్ సరాఫారాకు పూనుకోవడంతో జీర్ణించుకోని కాంగ్రెస్ రై తులపట్ల ప్రెమ వలక బోసినట్లు రైతులకు నిరంతర విద్యుత్ సరఫరా వద్దంటుం దని అన్నారు. విద్యుత్‌ను రైతులు 24గంటల్లో ఏసమయంలోనైన వాడుకునే సౌకర్యం కల్పిస్తె కాంగ్రెస్‌కు మింగుడు పడడంలేదనిహేద్దేవ చేశారు.ఇకనైన కాం గ్రెస్ శాసనసభ్యులు ప్రభుత్వంపపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని సూచించారు.

మృతుల కుటుంబాలకు ఎంపీపీ పరామర్శ



కాల్వశ్రీరాంపూర్, మనం న్యూస్ః మండలంలోని ఆయాగ్రామాల్లో వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను ఎంపిపి గొపాగాని సారయ్యగౌడ్ పరామర్శించారు. మిర్జంపేట గ్రామానికి చెందిన పుప్పాల ప్రేమాల,పేగడపల్లి గ్రామానికి చెందిన రెడ్డి మల్లమ్మ, ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంటాల మహేందర్‌లు ఇటివల మృతిచెందగా మంగళవారం సారయ్యగౌడ్ పరామర్శించి ప్రగాడసానుభూతి తెలిపారు. ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పొచాల సదానందం,సర్పంచ్‌లు సిరికొండ కొంరయ్య. అటికం శంకరయ్య,పుప్పాల నాగార్జున రావు,రావి సదానందం, ఉయ్యాల కుమార్‌స్వామి,సాయికృష్ణ తదితరులున్నారు.

సీఎం సర్వోన్నత సేవా పతకానికి ఎంపికైన 'ఎరబాటి'

కాల్వశ్రీరాంపూర్, మనం న్యూస్:పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన ఎరబాటి శ్రీనివాసరావుకు సీఎం సర్వోన్నత సేవాపథకాపనికి ఎంపికైయ్యారు. ఆయనకు పథకంలో పాటు రూ. లక్షల నగదు అవార్డును రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున సిఎం చేతుల మీదుగా ఆందకోనున్నారు. పెగడపల్లిలో రూలక్షలలతో మంచినీతి పథకం, రూ.430లక్షలతో సిసి కెమోరాలు అందించారు. ఈ సందర్భంగా ఆ గ్రామ సర్పంచి గొడుగు లక్ష్మీరాజకొమురయ్య, ఎంపిపి గోపగాని సారయ్యగౌడ్, ఎంపిటీసీ చలిగంటి లలిత రాంచంద్రం తదితరులు హర్షం వ్యక్త చేశారు.

కోరుట్లపేటలో నూతన గ్రామపంచాయితీకి స్థలపరిశీలన

ఎల్లారెడ్డిపేట, జవవరి 1, మనం న్యూస్ః ఎల్లారెడ్డిపేట మండలంలోని కోరుట్ల పేటలో ప్రగతిభవన్, నూతన గ్రామపంచాయి తీ నిర్మాణం కోసం జడ్పీటీసీ తోట ఆగయ్య స్తల పరిశీలన చేశారు. అలాగే తిమ్మాపూర్ గ్రా మంలోఓ ఎస్ఎండి క్యాంప్‌లో భాగంగా పశువులకు గాలికొట్టు వ్యాధి టీకాలను ప్రారంభించగా, ఈ క్యాంపును జేడి డాక్టర్ టివి రమణమూర్తి, ఏడి కొమురయ్యలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ అందె సుభాష్, సింగిల్‌విండో చైర్మన్ కృష్ణారెడ్డి, కొండ రమేష్, నాయకులు శ్రీనివాస్, కలెక్టర్ సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

గీతాకార్మికుల నూతన కమిటీ



ఎన్నికైన నూతన కార్యవర్గం

చందుర్తి, జవవరి 1, మనం న్యూస్ః చందుర్తి మండల కేంద్రంలో మంగళవారం గీతాకార్మిక నూతన కమిటీ కార్యవర్గం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులుగా బుర్ర దేవరాజుగౌడ్, ఉపాధ్యక్షులు మూ డపల్లి శేఖర్‌గౌడ్, పులి కిష్టయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి బుర్ర గంగాధర్‌గౌడ్, కోశాధికారి మెరుపుల నర్సయ్యగౌడ్, సంయుక్త కార్యదర్శులుగా బొంబొతుల గంగయ్యగౌడ్, గొల్లపల్లి శంకర్‌గౌడ్, సలహదారులు కత్తి తిరుపతిగౌడ్, గౌరవ అధ్యాపకులుగా మెరుపుల మల్లేశం గౌడ్, బొల్లిపల్లి నాగయ్య, గౌరవ సలహాదారుగా ఎగోలపు అంజయ్యగౌడ్, అధికార ప్రతినిధిగా బుర్ర శ్రీనివాస్‌గౌడ్, కార్యవర్గ సభ్యులు మెరుపుల నారాయణగౌడ్, సంపునూరి మురళి, బొడిగ అనీల్‌గౌడ్‌లు ఉన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఎ.బి బర్దన్ వర్దంతి



పెద్దపల్లి,మనం న్యూస్:ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని భారత కమ్యూనిస్ట్ కార్యాలయంలో మంగళవారం ఎ.బి బర్దన్ వర్దంతి వేడుకలు నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గౌతమ్ గోవర్దన్ వేడుకల్లో పాల్గొని ఎ.బి బర్దన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మద్దెల దినేష్,మానస్ కుమార్,విజయ్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింహులపల్లి కాపు సంఘం అధ్యక్షుడిగా గాండ్ల స్వామి



ధర్మారం,మనం న్యూస్:ధర్మారం మండలం నర్సింహులపల్లి గ్రామ శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా గాండ్ల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా కొమిరిశెట్టి ఓదెలు, కోశాదికారి దీటి ఎల్లయ్య,ప్రదాన కార్యదర్శి కొమిరిశెట్టి సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులుగా ఆకుల స్వామి, కుమ్మరికుంట ఓదెలు,దీటి లక్ష్మయ్య,కొమిరిశెట్టి రాజయ్య, లచ్చయ్య, గౌరవ అధ్యక్షులుగా ఆవుల రాజయ్యలను ఎన్నుకున్నారు.

సినీ నేపథ్య గాయకుడు జై శ్రీనివాస్‌కు సత్కారం



గాయకుడు శ్రీనివాస్ ఆత్మీయ సన్మానం చేస్తున్న విద్యార్థులు

గాంభీరావుపేట, మనం న్యూస్: మండల కేంద్రంలో ప్రముఖ నేపథ్యగాయకుడికి గాంభీరావుపేట శ్రీరామ విధ్యార్థులు ఆత్మీయ సత్కారం చేశారు. తొలిసారి అంతర్జాతీయ చలన చిత్రంలో బతుకమ్మ పాటను పాడిన శ్రీనివాస్ ఇటీవల తులుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించి, హాలీవుడ్ సినిమాలో ది ఇండియన్ పోస్టుమాన్ మూవీలో ఆయన బతుకమ్మ పాట పాడారు. కళాశాలలో నిర్వభహిం చిన ఓ కార్యక్రమానికి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రతిభను ప్రపంశిస్తూ పలువురు కొనియారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్, డైరెక్టర్ శీనివాస్, అధ్యాపకులు నవీన్, మమేందర్‌రెడ్డి, సతీష్ విద్యార్థులలు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 3)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఇష్టమైన ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. కొత్త ఉద్యోగానికి ప్రయత్నిస్తున్నవారు ఆ ప్రయత్నంలో సఫలం కావచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు. పెళ్లి సంబంధాలు కుదిరే సూచనలున్నాయి. ఉద్యోగంలో ఒత్తిడి పెరుగుతుంది.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

స్థాన చలనం సూచనలున్నాయి. ఉద్యోగంలో పని ఒత్తిడి పెరుగుతుంది. చేపట్టిన ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది. వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయి కానీ, ఇంట్లో మనశ్శాంతి తక్కువవుతుంది. ఆరోగ్యం జాగ్రత్త.

మిథునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

ఆదాయ పరిస్థితులు క్రమంగా మెరుగుపడతాయి. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, ఆరోగ్యం విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. ఇష్టం లేని ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

ఉద్యోగంలో పై అధికారుల మెప్పు పొందుతారు. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు. పెళ్లికి, ప్రేమ వ్యవహారాలకు ఇది సమయం కాదు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఉద్యోగంలో అనుకూల పరిస్థితులు నెలకొంటాయి. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

అధికారులు మీ శక్తి సామర్థ్యాలను గుర్తిస్తారు. ఫలితంగా అదనపు బాధ్యతలు మీద పడతాయి. కుటుంబ సభ్యులతో సరదాగా గడుపుతారు. ఇల్లు కొనేందుకు ప్లాన్ వేస్తారు. బదిలీ సూచనలున్నాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. అటు ఉద్యోగంలోనూ, ఇటు ఇంట్లోనూ చికాకులు ఎదురవుతాయి. దూర ప్రయాణ సూచనలున్నాయి. పెళ్లికి ఇది సమయం.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయం బాగానే ఉంటుంది. అయినా అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల మీద ఎక్కువగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఉద్యోగం మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి. తిప్పట ఎక్కువగా ఉంటుంది.

కుంభం (ధనిష్ట 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

చేయాల్సిన పనులన్నీ సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ గానీ, ఇంక్రిమెంట్‌గానీ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి. పిల్లలు మిమ్మల్ని ఆనందోత్సాహాల్లో ముంచెత్తుతారు.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

శుభ కార్యాలు తలపెడతారు. వ్యాపార రంగంలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి. దూర ప్రయాణాలు సంభవం. ప్రేమ వ్యవహారాల్లో ఆచితూచి అడుగువేయాలి.

ప్రజలతో మమేకమై పని చేస్తాం

జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగేనవర్



అసిఫాబాద్,మనం న్యూస్ః జిల్లాలోని ప్రజలతో మమేకమై పని చేస్తామని జిల్లాలో నూతన సంవత్సరంలో అత్యాధునిక పోలీస్ సేవలు అందించేలా కృషి చేస్తామని జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగేనవర్ తెలిపారు.సోమవారం జిల్లాలోని స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వార్షిక పాత్రికేయుల సమావేశంను ఏర్పాటు చేసి జిల్లా ప్రజలకు,పాత్రికేయ మిత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు.అనంతరం జిల్లాలో గతంలో జరిగిన నేరాలు గత సంవత్సరం జరిగిన నేరాల గురించి అవి పునరావృతం కాకుండా తీసుకుంటున్న చర్యలను గురించి ఎస్పీ వివారించారు.పోలీస్‌లయొక్క 2018 వార్షిక కార్యక్రమాలను జిల్లా ఎస్పీ వివారించారు.పోలీస్ అన్యువల్ ప్లాన్ ప్రకారం గ్రామాలలో ప్రతి విలేజ్ పోలీస్ అధికారి నకు గ్రామ పంచాయితి నందు ఒక డెస్క్ ఏర్పాటు,జిల్లా పోలీస్ ఉన్నత అధికారుల సమాచారం అఅందుబాటులో ఉండేలా చర్యలు,విలేజ్ పోలీస్ అధికారి గ్రామాలలో ఖచ్చితంగా సేవలు అందించేలా ప్రత్యేక ప్రణాళికలు రుపొందిస్తారన్నారు.విలేజ్ పోలీస్ అధికారి తప్పని సరిగా జనరల్ డైరీ నిర్వహణ, గ్రామాలలో పల్లె నిద్రల ద్వారా గ్రామాల సమాచారం సేకరణ ఇవ్వలన్నారు. జిల్లాలో గత కొంతకాలం కొనసాగుతున్న ఉద్రిక్త వాతావరణంను తగ్గించేందుకు శాశ్వత కమిటిలు ఏర్పాటు చేస్తామన్నారు.జిల్లాలో ముఖ్యంగా నేరాలు నిరోధించేందుకు ప్రత్యేక బృందాలు,స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసి గుట్కా, గుడుంబా, లిక్కర్,అహారం కల్తి చేసే వారిపైన,పబ్లిక్ ప్రాంతాలలో మద్యపానం చేసే వారిపైన ఖచ్చితమైన నిఘాను ఉంచుతామని,నేర పవృత్తినే అవలంబించే వారిపై వరుస నేరాలు పాల్పడువారిపైన పిడియాక్ట్,క్రిమినల్ షిట్‌లను తెరుస్తామని హెచ్చరించారు.పోలీస్‌లకు సాంకేతికంగా అవసరం అయిన బ్రిత్ అనలైసర్‌లని స్టేషన్‌లకు ఒకటి చొప్పున అందిస్తామని,స్టేషన్‌లో ఉండే వాహనాలకు జిపియస్ అనుసంధానం చేసి నిర్వహనకు ఒక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏర్పాటు చేస్తామని తెలిపారు.పోలీస్‌ల స్పందన సమయమును తగ్గించి గణనీయమైన సత్వర వేగవంతమైన సేవలను అందిస్తామని,సామజిక మాధ్యమాలతో కూడా సమస్యలను తెలిపేలా వాట్స్‌అప్,ఫేస్‌బుక్,ట్విట్టర్‌లలో కూడా తెలిపేలా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్వహిస్తారు.జిల్లాలో ఉన్నటువంటి సిర్పూర్,అసిఫాబాద్ స్టేషన్‌లను మోడల్ పోలీస్ స్టేషన్‌లుగా మారుస్తామని తెలిపారు.సిబ్బంది సంక్షేమానికి వారంలో ఒక రోజును విక్లిఆఫ్‌గా పరిగణిస్తు అమలు చేస్తామని అంతేకాకుండా వివాహ,పుట్టిన రోజులకు కూడా ప్రత్యేక సెలవు దినంను అమలు చేస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా ఎఎస్పి అడ్మిన్ గొద్రు,ఎస్పి ఇన్‌స్పెక్టర్ సుధాకర్,జిల్లా పాత్రికేయులు పాల్గొన్నారు.


రాజన్నను దర్శించుకున్న మధ్యప్రదేశ్ ఎంపీ



మధ్య ప్రదేశ్ ఎంపికి ప్రసాదాలందజేస్తున్న దృశ్యం

వేములవాడ, జనవరి 1, మనం న్యూస్ః ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారిని మంగళవారం మధ్య ప్రదేశ్ ఎంపి కైలాస్ విజయ్ వర్గీయ దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మాజీ ఎంపి జంగారెడ్డి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అద్దాల మండపంలో అర్చకులు వారికి ఆశీర్వచనం గావించి ప్రసాదాలను అందజేశారు.

శ్రీబద్దిపోచమ్మతల్లికి బోనాలు



క్యూలైన్‌లలో బోనాలతో భక్తులు

వేములవాడ, జనవరి 2, మనం న్యూస్ః ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీబద్దిపోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సం దర్భంగా భక్తులు క్యూలైన్‌లలో వేచియుండి అమ్మవారికి బోనం మొక్కులను చెల్లించుకున్నారు. మహిళలు బోనాన్ని అందంగా అలంకరించి నెత్తిపై పెట్టుకొని డప్పుచప్పుల మధ్య అమ్మవారికి బోనాన్ని సమర్పించారు. అనంతరం తమ మొక్కుడులైన ఒడియ్యం, కల్లుసాగ తదితర మొక్కులను ఎంతో భక్తిశ్రద్దలతో చెల్లించున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాధికారులు పర్యవేక్షించారు.

ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒకరు మృతి

-ఒకరికి తీవ్ర గాయాలు



ప్రమాదంలో మృతిచెందిన బొజ్జ శ్రీనివాస్

బోయినపల్లి, జనవరి 1, మనంః బోయినపల్లి మండలంలోని జగ్గారావుపల్లి-కొదురుపాక రహదారి వద్ద ద్విచక్ర వాహనాలు ఢీ కొని వ్యక్తి చెందాడు. ఒకరికి తీవ్ర గాయాలైయ్యాయి. బోయినపల్లి ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బోయిన పల్లి నుండి కొదురుపాక వెళ్తున్న బొజ్జ శ్రీనివాస్ అనే వ్యక్తి టీఎస్23ఈఏ3893 అనే ద్విచక్ర వాహనం వెళ్తుండగా వర్ధవల్లి బీఎస్ఎన్ఎల్ ఎక్సేంజ్ వద్ద కొత్తగా నిర్మాణంలో ఉన్న ప్లాట్ల వద్ద నుండి వాహనం మలుపు తిరగా అటువైపు నుండి వస్తున్న వాహనం ఏపి15వీజే6870 నెంబర్ గల మరో ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో బొజ్జ శ్రీనివాస్ అక్కడిక్కడే మృతిచెందాడు. వెనకాల కూర్చొన్న బొజ్జ కార్తీక్ తీవ్రగాయాలైనట్లు తెలిపారు. అతడిని బోయినపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించిగా మృతిచెందిన బొజ్జ శ్రీనివాస్ పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎమ్‌వి సురేందర్ తెలిపారు.

నేటి నుండి ఎన్ఎస్ఎస్ శిబిరం

కొటాల జనవరి 02 మనం న్యూస్ : కొటాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని తలోడి, నాగపెల్లి గ్రామాలలో నేటి నుండి ఎన్ఎస్ఎస్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సంవత్సరం కళాశాలలో ఎన్ఎస్ఎస్ రెండు శిబిరాలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. బుదవారం నుండి రెండు యూనిట్లు ఆయా గ్రామాలలో వారం రోజుల పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ మొదటి యూనిట్‌కు రాజమల్లు, రెండవ యూనిట్‌కు రాములు ప్రోగ్రాం అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

ఐఎఫ్‌టియుసి ఆధ్వర్యంలో ఛలో చెన్నై కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నస్పూర్, జనవరి 2, (మనం న్యూస్) : ప్రభుత్వ రంగ పరిశ్రమలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్టు కార్మికులను నియమించి శ్రమ దోపిడి చేస్తున్నారు ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు టి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం నస్పూర్ ఏరియాలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పర్మినెంట్ చేసే పనిని కాంట్రాక్టు కార్మికులు చేస్తున్నారు. సింగరేణిలో 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులతో పనిచేపిస్తు, శ్రమదోపిడికి పాల్పడున్నారని, ఈ విధానానికి వ్యతిరేకంగా అక్టోబర్ 2016న సుప్రీంకోర్టు ఒక పరిశ్రమలో రెండు రకాల వేతనాలు ఉండరాదని, ఇది శ్రమదోపిడికి బానిసవిధానానికి కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలను అవమాన పర్చడేమేనని, అందుచేతనే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, అయినా ఇప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విధానాన్ని అమలు చేయడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ కొరకు హామీ ఇచ్చిందని, కార్మికులు ఇప్పటి వరకు పర్మినెంట్ చేయలేదని, అలాగే సమాన పనికి సమాన వేతనం చెల్లించడం లేదు. కాంట్రాక్టు కార్మికుల పర్మినెంట్ కొరకు, సమాన పనికి సమాన వేతనం కొరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించుటకు ఐఎఫ్‌టియుతో పాటు మరో 9 సంఘాలు జనవరి 28 చెన్నైలో అఖిల భా రత సదస్సును నిర్వహిస్తున్నామని, ఈ సదస్సులో సింగరేణి వ్యాప్తంగా ఉన్నా కాంట్రాక్టు కార్మికులు విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు నాయకులు బి.బ్రహ్మానం దం, కె.నర్సయ్య, వి.యాదగిరి, ఎం.శంకర్, డి.పోషం, నూనె రమేష్, వి.రాజయ్య, ఆర్.పోశం, కె.రాజేందర్, జి.శోభ, ఆర్.రాజకళలు పాల్గొన్నారు.

ఆర్ఆర్ కాలనీలోని అక్రమ నిర్మాణాలు కూల్చివేత



అక్రమ నిర్మాణాలను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

వేములవాడ, జనవరి 2, మనం న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ నిర్మాణాలను వేములవాడ అర్బన్ తహసిల్దార్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మంగళవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. నాంపల్లి గ్రామ శివారులో శాభాష్‌పల్లి ఆర్ఆర్ కాలనీలో మినీ స్టేడియంను ఆనుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదుల మేరకు తహసిల్దార్ శ్రీనివాస్ ఆ ప్రాంతంలో పర్యవేక్షించి పలువురి నిర్మాణాలను జేసిబితో కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మణ్, వీఆర్వోలు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చందుర్తి, జనవరి 2, మనం న్యూస్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత పాలకవర్గ నూతన సంవత్సర 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అంబటి గంగాధర్, వైస్‌ఎంపీపీ రాజేశ్వర్‌రావు, ఎంపీటీసీలు కనుకయ్య, వేణ/, పావని సంతోష్, తిరుపతి, చిన్నరాజవ్వ, అమృతమ్మ, మంజుల, దేవరాజు, జల నర్సయ్య, ఎంపీటీవో శ్రీనివాస్, శైలజ రాణి నాయకులు శ్రావణ్, మహేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ‘సమాచారశాఖ ’ శుభాకాంక్షలు

హాపీ న్యూయర్ తెలిపిన డీడీ వెంకటేశ్వర్‌రావు



కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సర వేడుకలు తెలుపుతున్న సమాచారశాఖ సిబ్బంది

కరీంనగర్ బ్యూరో, మనం న్యూస్: కరీంనగర్ జిల్లా కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ కు జిల్లా సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్‌రావు, ఆ శాఖ ఉద్యోగులు మంగళవారం పుష్పగుచ్చం అందజేసి 2018 నూతన సంవత్సర శుభాకాంక్ష లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ ఎస్ కనుకయ్య, సీనియర్ అసిస్టెంట్ విశ్వేశ్వర్‌రావు సిబ్బంది పాల్గొన్నారు.

రేపు లూయిబ్రేయిల్ జన్మదిన వేడుకలు

కౌటాల జనవరి 02 మనం న్యూస్ :లూయిబ్రేయిన్ జన్మదిన వేడుకలను ఈనెల 4వ తేదిన మండల కేంద్రంలోని కోమురంభీం చౌరస్తాలో నిర్వహిస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. లూయిబ్రేయిన్ అందుల లిపి నిర్మాతగా పేరుగాంచి అందులకు ఆదర్శంగా నిలిచినందుకు ఆమో జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కౌటాల, చింతలమానెపెల్లి మండలాల నుండి వికలాంగులు, అన్ని కులసంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

వివాహిత ఆత్మహత్య



రమాదేవి మృతదేహం

లక్షెట్టిపేట, జనవరి 2, (మనం న్యూస్) : లక్షెట్టిపేట మండలం అంకతిపల్లి గ్రామానికి చెందిన రామాదేవి (28) అనే వివాహిత సోమారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్టు స్థానిక ఎస్సై సమ్మయ్య తెలిపారు. గంపలపెల్లి గ్రామానికి చెందిన రామాదేవికి అంకతిపెల్లి గ్రామానికి చెందిన అంజయ్యతో గత 12 సంత్సరాల క్రితం వివాహం జరిగింది. గత కొద్ది రోజులుగా అంజయ్య మద్యంకు బానిసై తాగి ఇంటికి వస్తున్నాడు, దానివల్ల కుటుంబంలో చాలాసార్లు గొడవలకు దారితీసింది. అదే తరుణంలో సోమవారంకూడా మద్యం తాగి ఇంటికి వచ్చాడు. కొత్త సంవత్సరం రోజున కూడా మద్యం తాగి ఇంటికి రావడం ఏమిటని రమాదేవి నిలదీయడంతో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. భర్త తాగుడుకు బానిసకావడం వల్ల ఇంటి పోషణ పట్టించుకోక పోవడంతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగిందని, ఇది గమనించిన కుటుంబీకులు మంచిర్యాల చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గం మధ్యంలోనే మృతిచెందిందని, ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

జీఎం కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్



అధికారులను ఆదేశిస్తున్న జీఎం

నస్పూర్, జనవరి 2, (మనం న్యూస్) : శ్రీరాంపూర్ సింగరేణి జీఎం కార్యాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా జీఎం సుభానీ జీఎం కార్యాలయంలోని అన్ని విభాగాలలో ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యాలయాల్లోని పనికి రాని సామాన్లను, పేపర్లను, కాలం చెల్లిన ఫైల్‌లను ఎప్పటికప్పుడు తీసివేయాలని, రిపేర్‌లోఉన్న ఎలక్ట్రికల్ వైరింగ్ వర్క్, సివిల్ వర్క్‌కు సంబంధిత పనులను అధికారులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజీఎం సత్యనారాయణ, చిత్తరంజన్ కుమార్, డిజీఎం పర్సనల్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సభలు



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న నాయకులు

వేములవాడ, జనవరి 1, మనం న్యూస్: టీఎస్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర రెండవ మహాసభల గోడ పత్రికను మంగళవవారం జిల్లా అధ్యక్షుడు గుర్రం అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఈ సందర్బంగా ఈ నెల 6, 7 తేదిల్లో హైదరాబాద్‌లో ఇట్టి మహాసభలకు మున్సిపల్ కార్మికులందరూ హాజరుకావాలన్నారు. కాంట్రాక్టర్ కార్మికులకు ఉద్యోగ భద్రతతో పాటు పర్మినెంట్ చేయాలని, వేతనాల పెంపుకోసం పోరాటం చేసేందుకే ఈ మహాసభలు నిర్వహిస్తునారని ఆయన తెలిపారు.

బీజేపీ పట్టణ కార్యవర్గ బూత్ కమిటీ సమావేశం



మాట్లాడుతున్న మధ్యప్రదేశ్ ఎంపీ

వేములవాడ, జనవరి 1, మనం న్యూస్: బీజేపీ పట్టణ కార్యవర్గం సమావేశం స్థానిక మంజునాథ ఫంక్షన్‌హాల్‌లో బూత్ కమిటీ సమావేశం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి సమావేశానికి మధ్యప్రదేశ్ ఎంపి కైలాస్ విజయ్ వర్గీయ హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. కేంద్ర పథకాలను రాష్ట్రప్రభుత్వ పథకాలుగా ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ప్రతీ బీజేపీ కార్యకర్త పార్టీకి ప్రత్యేక కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జంగారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, ఆది శ్రీనివాస్, రావుల రాంనాథ్‌లు, జెమిని శ్రీనివాస్‌రావు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జంగం రాజేందర్, నాయకులు శ్రీశైలం, రేగుల సంతోష్ బాబు, బండ మల్లేశం, శ్రీనివాస్, హన్మండ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రేట్ జగిత్యాల హెల్పింగ్ హ్యాండ్స్

దీనులకు అండగా మేము
అనాథలకు యువత చేయూత



సభ్యులను అభినందిస్తున్న కలెక్టర్







జగిత్యాల క్రైం,మనం న్యూస్: ఒక్క క్షణం టైం దొరికినా ఏ విధంగా డబ్బులు సంపాదించుకోవాలి అనుకుంటూ తమ కోసం తమ కుటుంబం కోసం అనుక్షణం పరితపిస్తూ బిజీగా ఉంటున్న ఈకాలంలో పక్కవారి గురించి ఆలోచించే పరిస్థితులు లేవు.అయినా కూడా కొన్ని సంస్థలు అనాధల కోసం ,వృద్ధులకోసం తమ వంతు సాయం చేస్తూన్నాయంటే వారికి చేతులెత్తి మొక్కాల్సిందే.ఇలాంటి సేవలో ముందంజలో ఉంది మన జగిత్యాల హెల్పింగ్ హ్యాండ్స్......వివరాల్లోకి వెళితే జగిత్యాలకు చెందిన ఆరుగురు యువతి యువకులు శ్రావణ్ అనే యువకుడు శ్రీకాంత్,రీచర్డ్, శ్యాం ,సృజన్‌లతో పాటు మరికొంతమందిని కలుపుకుని 'జగిత్యాల హెల్పింగ్ హ్యాండ్స్' అనే పేరుతో ఒక సంస్థను స్థాపించారు.ఆ యువకులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎవరికి రక్తం అవసరం ఉన్నా వెంటనే స్పందిస్తూ తమ నెట్‌వర్క్‌తో వారికి కావలసిన గ్రూపు రక్తాన్ని వెంటనే అందేలా సమకూరుస్తున్నారు.ఈ సంస్థ నెలకొల్పడానికి కారణం ఏంటని 'మనం'విలేకరి సదరు యువకులను అడుగగా వారు 2014 లో తమ స్నేహితుడి అమ్మమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా 6యూనిట్లు రక్తం అవసరం కావడంతో,స్నేహితులు ఎంత ప్రయత్నించినా 3 యూనిట్ల రక్తం దొరకగా అవి సరిపోకపోవడంతో ఆమె చనిపోయిందని,దీంతో ఆవేదన చెందిన శ్రావణ్ అతని మిత్రులు ఇలాంటి పరిస్థితి మరెవ్వరికి రాకూడదని అనుకుని ఎవరికి రక్తం అవసరమయినా తమకు వీలయినంత వరకు సహాయం చేయడంలో అడుగు ముందుకు వేశారు. దీంతోనే అదే సంవత్సరం జూన్7 న ఈ సంస్థను స్థాపించినట్లు వారు తెలిపారు.అప్పుడు మొదలైన ఈ యువత చేసే సేవ ఒక్క జగిత్యాల జిల్లాకే కాకుండా అంచెలంచెలుగా ఎదిగి ప్రస్థుతం తెలంగాణ రాష్ట్రంలో అంతటా తమ బృందాలను ఏర్పరుచుకొని ఎక్కడ ఎవరికి ఏ గ్రూపు రక్తం అవసరం ఉన్నా అందుబాటులో ఉన్న వారితో రక్తాన్ని సమకూరుస్తున్నారు. అంతేకాకుండా మనం రోడ్లపై వెళుతున్నప్పుడు రోడ్డు ప్రక్కన అనాధలు అక్కడక్కడా కనపడుతూనే ఉంటారు.మనం చూసి అయ్యోపాపం అనుకుంటూ బాధపడుతూ వెళతాం.కాని అలాంటివాళ్ళు శ్రావణ్ మిత్ర బృందం కంటబడితే మాత్రం వెంటనే వారిని అక్కున చేర్చుకుని వారికి సపర్యలు చేసి కావలసిన సదుపాయాలను ఏర్పరచి చివరికి అనాధ శరణాలయాల్లో చేర్పించే వరకు వదిలిపెట్టరు.రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందినగంగు అనే వద్ధురాలిలు గ్రామ పంచాయితీ ముందు పడి ఉండడం గమనించిన గ్రామ యువకులు కొందరు వీరికి తెలుపగా వెంటనే స్పందించి ఆమెను తీసుకవెళ్ళి చికిత్స చేయించి వద్ధాశ్రమానికి చేర్పించారు.అలాగే సారంగాపూర్ మండలం పెంబట్లలో సిరిసిల్లా జిల్లాకు చెందిన నర్సయ్య అనేవ్యక్తి అచేతన స్థితిలో ఉంటేగ్రామస్థుల సహాయంతో వారిని అక్కున చేర్చుకుని హైదరా బాద్‌లోని గుడ్‌స్మార్ట్‌హ్యాన్స్ ఇండియా వద్ధాశ్రమానికి చేర్చారు. అంతేకాకుండా జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎన్నో ఫంక్షన్ హాల్‌లు ఉన్నాయి.ప్రతి నిత్యం ఎదో ఒక శుభకార్యాలు అందులో జరుగుతూనే ఉంటాయి.కార్యక్రమానంతరం మిగిలిన ఆహార పదార్థాలను ఈ యువత సేకరించి అనాధపిల్లలకు,వృద్ధులకు పంచిపెడుతూ వారి ఆకలిని తీరుస్తున్నారు. ఈవిధంగా ఇప్పటివరకు ఎంతో మంది ఆకలిని తీర్చడం మెచ్చుకోదగ్గవిషయం.ఇలా అనాధలకు,పిల్లలకు,వృద్ధులకు ఏదో ఒక రకంగా సేవ చేస్తూనే ఉన్నారు ఈ జగిత్యాల హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు.సొంత అన్నదమ్ములు సైతం కలిసుండక తమదారి తాము చూసుకుంటూ తోబుట్టువులను సైతం పట్టించుకోని ఈ రోజుల్లో ఎవరో తెలియకపోయినా మీకు మేమున్నామంటూ,అక్కున చేర్చుకుని వారికి సపర్యలు చేస్తూ వారికా కావలిసిన సదుపాయాలను అందిస్తూ అనాధలకు,దీనులకు అండగానిలుస్తున్న జగిత్యాల హెల్పింగు హ్యాండ్స్ సభ్యులకు జోహార్ అనాల్సిందేనని పలువురు అంటున్నారు. ఈసంస్థ చేసే సేవను జగిత్యాల జిల్లా కలెక్టర్ డా,శరత్ అభినందించారు.



రాజన్న క్షేత్రంలో
వీఐపీ దోపిడీ





భక్తుల వద్ద దేవస్థానం పేరిట తెల్లకాగితంపై ముద్రించి ఇచ్చిన చిట్టీలు

వేములవాడ (మనం న్యూస్) : రాజన్న ఆలయంలో ఓ జూనియర్ అసిస్టెంట్ భక్తుల వద్ద దోపిడి చేస్తూ ధనార్జనే ధ్యేయంగా కొనసాగిస్తున్నాడు. అతన్ని అడిగే వారు లేక ఆడిందే ఆట..పాడిందే పాటగా నడిపిస్తున్నాడు. గతంలో శ్రీరాజరాజేశ్వరస్వామి అనుబంధ సంస్కృత పాఠశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసిన సమయంలో స్టోర్ రూం నిర్వాహకునిగా విధులు నిర్వహించడం జరిగింది. అయితే ఆ సమయంలో అట్టి స్టోర్ రూంకు సంబంధించిన రోజు వారి ఎంట్రీ రికార్డులను మాయం చేశాడనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పటికీ అట్టి రికార్డులను ఆలయానికి సమర్పించలేదంటే అతనికున్న పలుకబడి ఇట్టే అర్థమవుతుంది. అట్టి ఆరోపణలు ముగియక ముందే తనకున్న చోటా మోటా రాజకీయ అండతో ప్రధాన దేవాలయంలోని ప్రజా సంబంధాల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా చేరి అక్రమార్జనకు మళ్ళీ తెరలేపుతున్నాడని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. తనతో పాటు ఓ పదిహేను మందితో ఎలాంటి టెండర్‌లు లేకుండా ప్రైవేటు తొట్టిగ్యాంగును ఏర్పాటుచేసుకొని దర్శనానికి వచ్చే భక్తుల నుండి వేలాది రూపాయలు తీసుకొని ఓ తెల్లకాగితంపై తన కార్యాలయం ముద్రను వేసి వారికి గర్భగుడి దర్శనాలు, అభిషేకాలు తదితర స్వామి వారి పూజలు చేయిస్తున్నాడని భక్తులు పిర్యాదు చేసినా కూడా అతని తీరు మాత్రం యధావిధిగా కొనసాగుతూనే ఉంది. దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ కమీషనర్ ఇతన్ని సంబంధిత శాఖలో వాలంటిరీగా విధులు నిర్వహించాలని ఆదేశాలిచ్చినప్పటికీ ఆదేశాలు భేఖాతారు చేస్తూ ఈ ఉద్యోగి ప్రజాసంబంధాల అధికారిని చెపుకుంటూ సొంత ఐడికార్డును ముద్రించుకొని వీఐపి, వీవీఐపి దర్శన సమయాల్లో వారి పక్కనే ఉంటూ ఫోటోలు తీసుకుంటూ సోషల్ మీడియాలో తన తొట్టిగ్యాంగుతో పోస్టింగ్ చేయించుకోవడం అతనికో షోకు..వచ్చిన వీఐపిలను జోకుతూ రాజకీయ లింక్‌ను పెంచుకొని ఆలయంలో పనిచేసే మిగతా అధికారులను తనకు రాజకీయ చరిత్ర ఉందని వేధించి పైశాచిక ఆనందం పొందడం అతనికొక అలవాటుగా మారింది.

గతంలో ఓ హైదరాబాద్ భక్తుడు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

రాజన్న ఆలయానికి 29 జనవరి 2016న రాఘవేంద్ర అనే భక్తుడు అతని కుటుంబ సభ్యులతో రాజన్న దర్శనం నిమిత్తం స్వామి వారి ఆలయానికి విచ్చేయడం జరిగింది. ఇతను విచ్చేసిన సంధర్భంలో మొట్టమొదటగా తెలంగాణ ఉపముఖ్యమంత్రి సిఫార్సు లేఖతో దేవాలయ ప్రజాసంబంధాల కార్యాలయానికి వెళ్లారు. అక్కడ పద్నా లుగు మందికి గాను రూ. 4 వేలు తీసుకొని ఓ తెల్లకాగితంపై ప్రజాసం బంధాల కార్యాలయం ముద్రతో వారిని గుడి వెనకాల జిగ్‌జాగ్ లైన్లలో వదిలి వెళ్ళారని దీంతో వారికి రెండు గంటల సమయం పట్టిందని ఇట్టి కార్యాలయ అధికారి మాదగ్గర డబ్బులు తీసుకొని ఎలాంటి రశీదు ఇవ్వకుండా తమను దోపిడికి గురిచేసి మనోభావాలు దెబ్బ తీశారని అట్టి కార్యాలయంపై ఆలయ కార్యనిర్వాహణ అధికారికి పిర్యాదు చేశా నని భక్తుడు రాఘవేంద్ర తెలిపారు. అయినప్పటికి ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని రాఘవేంద్ర ''మనం'' ప్రతినిధితో ఫోన్‌లో తన ఆవేదనను తెలిపాడు. ఒక రాఘవేంద్ర దగ్గరే రూ. 4 వేలు తీసుకు న్నారంటే అలాంటి భక్తుల వద్ద ఎంతెంత తీసుకొని కోట్లాది రూపా యలను సంపాదించాడో ఇదొక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

సామాన్య భక్తులకు అందని పీఆర్వో సేవలు..

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి సుదూర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తుంటారు. అయితే భక్తులు రాజన్న ఆలయంలో ఏ కౌంటర్ ఎక్కడ ఉందో..ఏ లైన్లో దర్శనానికి వెళ్ళాలో తెలియక సతమతవుతుంటారు. పీఆర్వో కార్యాలయం అంటే ప్రజాసంబంధాల శాఖ.. కాని ఇక్కడ పీఆర్వో కార్యాలయం కేవలం వీఐపి, వీవీఐపిలకే సేవలందించే కార్యాలయంగా మారిందని ఆరోపణలు వినవస్తున్నాయి. భక్తులు అధికంగా వచ్చే శుక్ర, ఆది, సోమవారాల్లో పీఆర్వో కార్యాలయం పేరిట చిట్టిలు ఆలయంలోని నేరుగా వెళ్లే ద్వారం దగ్గర వాటిని చూపించి దర్శనానికి తీసుకెళుతుంటారు. ఇదే పీఆర్వో కార్యాలయంలో ఓ జూనియర్ అసిస్టెంట్ విధులు నిర్వహిస్తాడు కానీ అతను చెప్పుకునేది మాత్రం తాను పీఆర్వోనని చెపుకుంటాడు. ఒక జూనియర్ స్థాయి ఉద్యోగి ఎలా పీఆర్వో అవుతాడని ఆలయంలో పనిచేసే పలువురు చర్చింకుంటున్నారు. దీంతో ఓ మామూలు జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగి ఎలా విధులు నిర్వహిస్తున్నాడో అనేది ప్రశ్నగా మిగిలింది.



దర్శనానికి దేవస్థానం అసలు రశీదు



పీఆర్వోకు భక్తుడు ఈవోకు ఇచ్చిన పిర్యాదు లేఖ

కౌటాలలో వేడెక్కుతున్న రాజకీయం

ఎంపీటీసీ స్థానానికి పోటాపోటీ ర్యాలీలు...

నేటితో ముగిసిన నామినేషన్ ప్రక్రియ..

నామినేషన్ వేసిన 16మంది అభ్యర్థులు...



నామినేషన్‌లో భారీ ర్యాలీ తీసిన టిఆర్ఎస్ పార్టీ (ఫైల్)

కాగజ్‌నగర్ జనవరి 02 మనం న్యూస్ : సిర్‌పూర్ నియోజకవర్గంలోని కౌటాల మండలంలో రాజకీయం వేడెక్కింది.గతంలో ఎంపీపీగా పని చేసిన చదువుల జ్యోతి ఎంపీపీ పధవికి, ఎంపీటీసీ సభ్యాత్వానికి గత నెల రోజుల క్రితం రాజీనామ చేయడంతో అక్కడ ఎన్నికలు అనివార్యం అయ్యాయి. చదువుల జ్యోతి అధికార పార్టీ నుండి ఎంపీపీగా కొనసాగినప్పటికి పార్టీలోని అంతర్గత విభేదాల కారణంగా తన పధవికి రాజీనామ చేసింది. ఎన్నికల కమీషన్ కౌటాల ఎంపీటీసీ స్థానానికి నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుండి కౌటాలలో రాజకీయం వేడిక్కింది. మంగళవారంతో నామినేషన్‌ల ప్రక్రియ పూర్తి కావడంతో 16 మంది అభ్యార్థులు నామినేషన్ వేశారు. టిఆర్ఎస్ పార్టీ నుండి నామినేషన్ దాఖాలు చేసిన అభ్యార్థులు పెద్దర్యాలీ చేసి తమ సత్తాను చాటుకొగా, దానికి దీటుగా కాంగ్రేస్ పార్టీ అభ్యార్థి సైతం ర్యాలీలు తీశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న తరుణంలో తమ సత్తాను చాటుకొవడానికి ఇటు ఎమ్మేల్యే కోనేరు కొనప్ప, అటు కాంగ్రేస్ పార్టీ నాయకుడు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ సిడం గణపతి, పాల్వాయి పురుషోత్తంరావు కుమారుడు పాల్వాయి హరిష్‌రావులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకరికి మించి మరోకరు తమ ఉనికిని కాపాడుకొవడానికి ప్రయత్నాలు మమ్మరం చేస్తున్నారు. గత ఎమ్మేల్యే ఎన్నికల్లో కోనేరు కొనప్ప గెలుపుకు కారణం అయిన కౌటాల మండలంలో తన పట్టు ఇంకా కొనసాగుతుందని నిరుపించుకుంటున్నారు. ఆయనకు దీటుగా ఇతర పార్టీలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఎంపీపీ పదవికి రాజీనామ చేసిన చదువుల జ్యోతి పాల్వాయి వర్గాని మద్దుతు పలుకుతుంది. ఈనెల 11న ఎన్నికలు జరగనుండగా, 13వ తేదిన ఫలితాలు వెలువడనున్నాయి. 6వ తేదిలోక నామినేషన్ ఉపసంహరణ ప్రక్రియ పూర్తి అవుతుంది. ఈనెల 13న పార్టీల భవితవ్యం తెలనుంది.

బరిలో నిలిచిన అభ్యర్థులు వీరే...

కౌటాల ఎంపీటీసీ స్థానానికి పదహారు మంది నామినేషన్లు వేశారు. ఇందులో టిఆర్ఎస్ పార్టీ నుండి ఎస్ స్వప్న, మదునమ్మతో పాటు మరోకరు, కాంగ్రేస్ పార్టీ నుండి నాలుగు నామినేషన్‌లు వేయగా ఇందులో డి స్వప్న, ఆదే అమృత, ఎల్మాల శంకర్‌బాయి, టిడిపి నుండి జతంగల శారద, బిజేపి నుండి తాళ్ళపెల్లి మంజూల, స్వతంత్ర అభ్యార్థులుగా సుజాత తదితరులు ఉన్నారు.



పోటీగా భారీ ర్యాలీ తీసిన కాంగ్రెస్ పార్టీ (ఫైల్)

మధ్యాహ్నభోజన వంట సిబ్బంది
వేతనాలు పెంచండి

కరీంనగర్ బ్యూరో మనం న్యూస్: దేశ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్న బోజన వంట సిబ్బంది వేతనాలు వెంటనే పెంచాలని పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో కరీంనగర్ ఎంపి వినోద్ కుమార్ లేవనెత్తారు. రూల్ 377 క్రమం నోటీస్ ద్వారా నేటి పార్లమెంట్ సమావేశాలలో పాల్గొన్న సభ్యులు వినోద్ కుమార్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలో మధమ్యాహ్న బోజపనం వడ్డి స్తున్నారనే ఆంశాన్ని లేవనెత్తారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలనే ద్దేశ్యంతో మధ్యాహ్న బోజనం పథకాన్ని అమలు చేసుప్తున్నారని. కానీ అందుకు నిరంతరం శ్రమి స్తున్న వంట సిబ్బంది మాత్రం తాత్కాలిక సిబ్బందిగానే పరిగనిస్తూ సేవకు లుగానే గుర్తించి కేవలం నెలకు రూ.1000 గైవరవేతనం చెల్లిస్తున్నారని అన్నారు. ధరలు పెరిపోయిన నేపథ్యంలో వేతనాలు పెంచాల్సిన అవసర ముందన్నారు. దేశవ్యాప్తంగా 25 లక్షల మంది మధ్యాహ్న బోజన వంట సిబ్బంది ఉన్నా రని, వారి వేతనాలు పెంచడం వల్ల వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందన్నారు.

పెద్దపల్లి జిల్లాపై నీలినీడలు

ఆందోళనలో ప్రజలు...జిల్లాను కొనసాగించాలి లేకుంటే ఆందోళనలు తప్పవు

ప్రభుత్వం వెంటనే సమాదానం చెప్పాలంటున్న ప్రతిపక్ష నాయకులు

పెద్దపల్లి ,మనం న్యూస్:కొత్తగా ఏర్పడ్డ జిల్లాలను ప్రభుత్వం కుందించాలని చూస్తుందని వస్తున్న వార్తలతో పారిశ్రామిక జిల్లా పెద్దపల్లి వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అటు ప్రతిపక్ష నాయకులు పెద్దపల్లి జిల్లాను కొనసాగించకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్దం అంటూ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేస్తున్నాయి.ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు అనేక మదింపుల అనంతరం పది జిల్లాలను కాస్త 31 జిల్లాలుగా మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది.2016 దసరా నుండి కొత్త జిల్లాలలో పూర్తిగా అధికారిక పరిపాలన కొనసాగుతుంది. కాగా కొంత కాలంగా వరంగల్ అర్బన్ ,రూరల్ జిల్లాలను ప్రభుత్వం ఒక్క జిల్లాగా మార్చునున్నట్లు రెండు జిల్లాల అధికారాలను ఒకే కలెక్టర్‌కు అప్పజెప్పడంతో ఈ వ్యవహారం బయటకు వచ్చింది.దీనికి తోడు చివరి దశలో ప్రభుత్వ నిర్ణయంతో ఏర్పడిన కొత్త జిల్లాలు జనగాం,నిర్మల్,మేడ్చల్,పెద్దపల్లి తదతర జిల్లాలను కొనసాగించాల వద్దా అంటూ కేసీఆర్ యోచిస్తున్నట్లు పలు దిన పత్రికల్లో వచ్చిన కథనాలతో అటు నాయకుల్లో ఇటు ప్రజల్లో ఆందోళనలు మొదలవుతున్నాయి. సింగరేణితో,పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుతున్న పెద్దపల్లిని పదకొండు పాత మండలాలు,మూడు కొత్త మండలాలతో కలుపుకుని పెద్దపల్లి జిల్లాను ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గారు నిర్ణయం తీసుకోవడంతో ఈ ప్రాంత ప్రజల ఆనందానికి అవరోదం లేకుండా పోయింది.కాని సంవత్సర కాలం గడిచే సరికి ఆ ఆశలు ఆవిరయ్యే పరిస్థితి వచ్చింది. పెద్దపల్లి పార్లమెంట్ ,రామగుండం, మంథని, పెద్దపల్లి మూడు నియోజకవర్గాలతో ముచ్చటగా ఏర్పాటైన పెద్దపల్లి జిల్లాను కొనసాగించాలని లేకుంటే వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు గట్టి ఎదురు దెబ్బ తప్పదని ప్రతిపక్షాలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.దీనికి తోడు పెద్దపల్లి జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ప్రభాకర్‌రెడ్డి పదవి విరమణ పొందడంతో మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు జిల్లా అదనపు బాధ్యతలు అప్పజెప్పడంతో పెద్దపల్లి వాసుల్లో చర్చ మొదలయ్యింది.ఒక వైపు రామగుండం కమిషనరేట్ పరిదిలో పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగతూ , ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కాళేశ్వరం ప్రాజెక్టుకు పెద్దపల్లి జిల్లా మూల స్థంబంగా ఉంది. అన్ని మండలాలకు పెద్దపల్లి జిల్లా కేంద్రం అందుబాటులో ఉన్న నేపథ్యంలో ప్రజలకు పరిపాలన సౌలభ్యంగా మారింది. కేసిఆర్ స్వయంగా పెద్దపల్లిని జిల్లాను సూచించిన క్రమంలో ,జిల్లా కేంద్రానికి కావలసిన రైల్వే జంక్షన్,ప్రభుత్వ కార్యాలయాలు ,డివిజన్ ఆఫీసులు,రాజీవ్ రహదారి వంటి అన్ని సదుపాయాలు దానికి తోడు లోక్‌సభ స్థానంతో ప్రాదాన్యత సంతరించుకుని పరిపాలన సక్రమంగా సాగుతున్న క్రమంలో ప్రభుత్వం వెంటనే పెద్దపల్లి జిల్లా విషయంలో పుకార్లకు తెర దించాలని జిల్లాను కొనసాగించాలని జిల్లావాసులు,నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



ఎమ్మెల్యే పర్యటన



కోరుట్ల, మనం న్యూస్: కోరుట్ల పట్టణంలోని వార్డు సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే 15,22,23 వార్డులలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వార్డులోని ప్రజలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సమస్య కోసమే ఉన్నదని, బంగారు తెలంగాణ సాద్యంలో భాగంగా ఎళ్ళవేళల కష్టపడ టానికి సిద్దంగా ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా కోరుట్ల పట్టణంలోని వార్డులలో నీటి కొరత ఎక్కడైతే ఉందో ఆ ప్రాంతంలో ట్రాక్టర్ల ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేస్తామని ఆయన ప్రజలు హామీ ఇచ్చారు. అనంతరం స్వఛ్ఛ సర్వేక్షన్ గురించి ప్రజలకుఅ వగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ వాణిరెడ్డి, డీఈ ప్రభాకర్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజయ్య, అన్నం అనిల్, కౌన్సిలర్లు రఫియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.





నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఎకనామిక్స్

1. కిందివాటిలో జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్సెస్)కి సంబంధించిన రాజ్యాంగ సవరణ ఏది?
   1) 64 2) 87 3) 96 4) 101
2. జీఎస్టీ విధించి, వసూలు చేసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రాజ్యాంగంలోని ఎన్నో అధికరణ కల్పిస్తోంది?
   1) 120 2) 210
   3) 246 4) 301
3. ప్రస్తుత జీఎస్టీలోని భాగాలేవి?
   1) సీజీఎస్టీ (Central Goods and Services Tax), ఎస్‌జీఎస్టీ (State Goods and Services Tax), యూటీజీఎస్టీ (Union Territory Goods and Services Tax)
   2) ఐజీఎస్టీ (Integrated Goods and Services Tax)
   3) 1, 2 4) పైవేవీ కావు
4. జీఎస్టీకి సంబంధించిన అంశాలకు అధికార కేంద్రమైన జీఎస్టీ కౌన్సిల్‌కు ఎవరు అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు?
   1) రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి
   2) కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి
   3) ప్రధానమంత్రి
   4) కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి
5. జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయ ప్రక్రియలో అవసరమైన కోరం?
   1) సభ్యుల్లో 1/4 వంతు
   2) సభ్యుల్లో 1/2
   3) మొత్తం సభ్యులు
   4) సభ్యుల్లో 10 వంతు
6. ఒక వ్యక్తి వ్యాపార లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలకు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
7. ఈశాన్య రాష్ట్రాలు, ప్రత్యేక తరగతి ఉన్న రాష్ట్రాల్లో ఒక వ్యక్తి ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ ఎన్ని రూ.లక్షలు మించితే అతడు జీఎస్టీ పరిధిలోకి వస్తాడు?
   1) రూ.20 లక్షలు 2) రూ.10 లక్షలు
   3) రూ.50 లక్షలు 4) రూ.75 లక్షలు
8. కాంపోజిట్ డీలర్ ఆర్థిక లావాదేవీల వార్షిక విలువ?
   1) రూ.75 లక్షల వరకు
   2) రూ.1 కోటి వరకు
   3) రూ.3 వరకు
   4) రూ.5 కోట్ల వరకు
9. జీఎస్టీలో భాగంగా వస్తువుల విభజనకు ఉపయోగిస్తున్న విధానం?
   1) ఎబీఎన్ కోడ్ 2) ఐఎస్‌బీఎన్ కోడ్
   3) ఐపీసీ కోడ్ 4) హెచ్‌ఎస్‌ఎన్ కోడ్
10. జీఎస్టీకి దోహదం చేయడానికి ఉపయోగిస్తున్న కంప్యూటర్ ఆధారిత వ్యవస్థ ఏది?
    1) జీఎస్టీడీ 2) జీఎస్టీఎం
    3) జీఎస్టీటీ 4) జీఎస్టీఎన్
11. జీఎస్టీ చట్టంలోని 171 సెక్షన్‌లో **Anti Profiteering** తో కలిగే ప్రయోజనం?
    1) వినియోగదారులపై భారం తగ్గుతుంది
    2) విదేశీ వ్యాపారం పెరుగుతుంది
    3) కేంద్రపాలిత ప్రాంతాలకు లాభం చేకూరుతుంది
    4) పైవన్నీ
12. ఒక వ్యాపారస్తుడు తాను కొనుగోలు చేసిన వివిధ వస్తువులకు ముందుగానే చెల్లించిన పన్ను విలువ తగ్గించి, తాను కొత్తగా తయారుచేసిన వస్తు విలువలకు మాత్రమే పన్ను కట్టడాన్ని ఏమంటారు?
    1) రిటర్న్ దాఖలు చేయడం
    2) ఇన్‌వాయిస్ రూపొందించడం
    3) ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకోవడం
    4) పైవేవీకావు
13. జీఎస్టీ విధానంలో కంప్యూటర్ ఆధారిత సహాయం కోసం ప్రభుత్వం 34 కంపెనీలను ఎంపిక చేసింది. వాటిని ఏమని పిలుస్తారు?
    1) ఏఏఆర్ (Authority for Advance Rulings)
    2) జీఎస్‌పీ (GST Suvidha Provider)
    3) ఎస్‌ఏడీ (Special Additional Duty of customs)
    4) పైవేవీకావు
14. జీఎస్టీలో సాధారణ పన్ను రేట్లు ఎన్ని?
    1) 2 2) 3 3) 4 4) 5
15. బంగారంపై జీఎస్టీ రేటు ఎంత?
    1) 1 శాతం 2) 2 శాతం
    3) 3 శాతం 4) 4 శాతం
16. ప్రస్తుత జీఎస్టీ పరిధిలో లేకుండా రాష్ట్రాల పన్ను వ్యవస్థలోనే ఉన్న అంశం ఏది?
    1) ఎక్సైజ్ 2) పెట్రోలియం ఉత్పత్తులు
    3) ఎలక్ట్రిసిటీ 4) పైవన్నీ
17. జీఎస్టీ అమలు వల్ల ఎదురయ్యే నష్టాన్ని భర్తీ చేయడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఎన్నేళ్లు సహకారం అందించనుంది?
    1) ఐదేళ్లు 2) నాలుగేళ్లు
    3) మూడేళ్లు 4) రెండేళ్లు
18. జీఎస్టీ అమల్లో ఎదురయ్యే నష్టాల అంచనాకు ఏ సంవత్సరాన్ని ప్రాతిపదిక సంవత్సరంగా తీసుకున్నారు?
    1) 2014 - 15 2) 2015-16
    3) 2016-17 4) 2017-18
19. జీఎస్టీ అమలు కారణంగా రాష్ట్రాలు ఆశించిన ఆదాయం కంటే ఎంత శాతం తగ్గితే దాన్ని కేంద్రం భర్తీ చేస్తుంది?
    1) 12 శాతం 2) 13 శాతం
    3) 14 శాతం 4) 15 శాతం
20. నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ (ఎన్ఏసీఈఎన్) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) ఫరీదీబాద్ 2) న్యూఢిల్లీ
    3) గుర్గావ్ 4) ఆగ్రా
21. కిందివాటిలో జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలేవి?
    1) ధరల నియంత్రణ
    2) ప్రజలపై చేసే సంక్షేమ వ్యయంలో పెరుగుదల
    3) ఎగుమతుల ప్రోత్సాహం 4) పైవన్నీ
22. వనజ ఎన్.శరణ్ ప్రస్తుతం దేనికి చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు?
    1) సీబీఈసీ (Central Board of Excise and Customs)
    2) జీఎస్టీఎన్ (Goods and Service Tax Network)
    3) జీఎస్టీ కౌన్సిల్
    4) జీఎస్పీ (GST Suvidha Provider)
23. జీఎస్టీ అమలులో భాగంగా ఏర్పాటు చేసిన వినియోగదారుల హెల్ప్‌లైన్ నంబర్ ఏది?
    1) 10404 2) 14404
    3) 14440 4) 10444
24. జీఎస్టీలో భాగంగా వ్యాపారస్తుల పనితీరును గుర్తించడానికి అమల్లోకి తెచ్చిన కొత్త విధానం?
    1) సిబిల్ రేటింగ్ 2) క్రెడిట్ రేటింగ్
    3) కంప్లైన్స్ రేటింగ్ 4) ఫార్వర్డ్ ట్రేడింగ్
25. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ సంస్థ ఎక్కడ ఉంది?
    1) గుర్గావ్ 2) ఫరీదాబాద్
    3) ఆగ్రా 4) న్యూఢిల్లీ
26. జీఎస్టీని నిర్వచించే ఆర్టికల్ ఏది?
    1) 126 2) 266
    3) 366 (12A) 4) 441 (2B)
27. కిందివాటిలో జీఎస్టీ నుంచి మినహాయింపు పొందినవి ఏవి?
    1) సెజ్ వ్యవహారాలు
    2) సెక్యూరిటీ/స్టాక్ మార్కెట్
    3) 1, 2 4) పైవేవీకావు
28. ఎంతమేరకు వార్షిక ఆర్థిక లావాదేవీలు చేసేవారు తమ ఇన్‌వాయిస్‌ల్లో హెచ్‌ఎస్‌ఎన్ కోడ్‌లు ఉపయోగించాల్సిన అవసరం లేదు?
    1) రూ.1.5 కోట్ల కంటే తక్కువ
    2) రూ.2.5 కోట్ల కంటే తక్కువ
    3) రూ.3.5 కోట్ల కంటే తక్కువ
    4) రూ.4.5 కోట్ల కంటే తక్కువ
29. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే తక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తులు ఎంత శాతం రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటారు?
    1) 10 శాతం 2) 90 శాతం
    3) 80 శాతం 4) 20 శాతం
30. జీఎస్టీలో భాగంగా రూ.1.5 కోట్ల కంటే ఎక్కువ వార్షిక టర్నోవర్ కలిగిన వ్యాపారస్తుల్లో ఎంత శాతం కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉంటారు?
    1) 20 శాతం 2) 30 శాతం
    3) 40 శాతం 4) 50 శాతం
31. రూ.75 లక్షలకుపైగా వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారస్తులను జీఎస్టీలో ఏమని వ్యవహరిస్తారు?
    1) కాంపోజిట్ డీలర్ 2) రెగ్యులర్ డీలర్
    3) ప్రాధాన్యతా డీలర్
    4) హెచ్‌ఎస్‌ఎన్ డీలర్
32. జీఎస్టీలో వ్యాపారస్తుల రిజిస్ట్రేషన్‌లో ఉపయోగించేది?
    1) బీఎన్ 2) యూఐఎన్
    3) యూడీఐ 4) టీఏపీ
33. కొన్ని రకాల ఖరీదైన, అరుదైన లోహాలు, రాళ్లపై ఏర్పాటు చేసిన జీఎస్టీ స్లాట్?
    1) 3 శాతం 2) 17 శాతం
    3) 18 శాతం 4) 0.25 శాతం
34. వ్యాపారస్తులకు ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో తిరిగి చెల్లించే రిఫండ్‌ల సహాయంతో ఏపీ జీఎస్టీ చట్టం ఏర్పాటు చేసిన నిధి?
    1) ఉత్పత్తిదారుల సంక్షేమనిధి
    2) వినియోగదారుల సంక్షేమ నిధి
    3) గ్రామీణ సంక్షేమ నిధి 4) పైవన్నీ

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 2;
5) 2; 6) 1; 7) 2; 8) 1;
9) 4; 10) 4; 11) 1; 12) 3;
13) 2; 14) 3; 15) 3; 16) 4;
17) 1; 18) 2; 19) 3; 20) 1;
21) 4; 22) 1; 23) 2; 24) 3;
25) 1; 26) 3; 27) 3; 28) 1;
29) 2; 30) 4; 31) 2; 32) 2;
33) 4; 34) 2.

పర్యావరణం

1. ఐక్యరాజ్యసమితి 'జీవవైవిధ్య దశాబ్దం'గా దేన్ని ప్రకటించింది?
   1) 2001-10 2) 2011-20
   3) 2021-30 4) 1991 - 2000
2. 'అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం' ఏ రోజు నిర్వహిస్తారు?
   1) ఏప్రిల్ 22 2) మే 22
   3) జూన్ 20 4) డిసెంబర్ 21
3. **Convention on Biological Diversity** అంతర్జాతీయ ఒప్పందాన్ని రూపొందించింది?
   1) యునెస్కో 2) యూఎన్‌ఈపీ
   3) 1, 2 4) ఏదీకాదు
4. భారత్‌లోని ఏ ప్రాంతంలో లయన్ టెయిల్డ్ మకాక్ అనే కోతి కనిపిస్తుంది?
   1) పశ్చిమ కనుమలు
   2) ఈశాన్య హిమాలయాలు
   3) తూర్పు కనుమలు
   4) అండమాన్ నికోబార్ దీవులు
5. **Conservation International** అనే అంతర్జాతీయ పరిరక్షణ సంస్థ ఎక్కడ ఉంది?
   1) మెక్సికో 2) నైరోబీ
   3) లండన్ 4) వాషింగ్టన్
6. ప్రపంచంలోని 17 మెగా బయోడైవర్సిటీ దేశాల జాబితాలో లేనిది?
   1) శ్రీలంక 2) వెనెజువెలా
   3) కొలంబియా 4) ఇండోనేసియా
7. భారతదేశంలో ఎన్ని టైగర్ రిజర్వులు ఏర్పాటు చేశారు?
   1) 46 2) 48
   3) 50 4) 52
8. జీవవైవిధ్య సంరక్షణ కోసం కుదుర్చుకున్న Convention on Biological Diversity (BD) అంతర్జాతీయ ఒప్పందం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   1) 1993 2) 1994
   3) 1995 4) 1996
9. నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ ఎక్కడ ఉంది?
   1) చెన్నై 2) బెంగళూరు
   3) తిరువనంతపురం 4) గాంగ్‌టక్
10. యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ **(UNEP)** ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
    1) జెనీవా 2) న్యూఢిల్లీ
    3) వాషింగ్టన్ 4) నైరోబీ
11. దేశంలో ఆసియా సింహం సంరక్షిత ప్రాంతం ఏది?
    1) గిర్ అడవులు
    2) వేనాడ్ అభయారణ్యం
    3) పెంచ్ జాతీయ పార్కు 4) పైవన్నీ
12. రెండు భిన్న ఆవరణ వ్యవస్థల మధ్య ఉన్న పరివర్తన ప్రాంతాన్ని ఏమంటారు?
    1) ఎకోటైప్ 2) ఎకోటోన్
    3) సిన్‌టైప్ 4) ఇకార్డ్
13. ఆవరణ వ్యవస్థ **(Eco system)** అనే పదాన్ని ప్రతిపాదించినవారు?
    1) ఎ.జి.టాన్స్‌లే 2) ఇ.పి.ఓడం
    3) ఎర్నెస్ట్ హెకెల్ 4) క్లెమెంట్స్
14. ఆవరణ శాస్త్రాన్ని జీవ సమాజాల విజ్ఞానంగా నిర్వచించింది ఎవరు?
    1) క్లెమెంట్స్ 2) క్రెబ్స్
    3) హెకెల్ 4) ఓడం
15. ఒక భౌగోళిక ప్రాంతంలోని భిన్న జాతులకు చెందిన జీవుల సముదాయాన్ని ఏమంటారు?
    1) జనాభా 2) జీవ మండలం
    3) జీవ సమాజం 4) జీవగోళం
16. కింద పేర్కొన్న ఆవరణ వ్యవస్థల్లో అత్యంత బలహీనమైంది ఏది?
    1) ఆకురాల్చే అడవి
    2) వర్షాధార అడవి
    3) గడ్డి నేల
    4) టండ్రా
17. దేశంలో సింహాలు ఎక్కువగా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలో కనిపిస్తాయి?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) మధ్యప్రదేశ్ 4) పైవన్నీ

సమాధానాలు

1) 2 ; 2) 2; 3) 2; 4) 1;
5) 4; 6) 1; 7) 3; 8) 1;
9) 1; 10) 4; 11) 1; 12) 2;
13) 1; 14) 1; 15) 3; 16) 4;
17) 1.

Which country won the South Asian Basketball Association?

1. The Reserve Bank of India has identified which of the following as a Domestic Systemically Important Bank (D-SIB) in September 2017? (This is the third D-SIB after SBI and ICICI Bank)
1) HDFC Bank 2) Axis Bank
3) Oriental Bank of Commerce
4) Punjab National Bank
5) None of these

2. Temple Trees is the official residence of the Prime Minister of which of the following countries?
1) Cambodia 2) Sri Lanka
3) Thailand 4) Myanmar
5) Nepal

3. Union Minister for Women and Child Development Maneka Gandhi inaugurated India's first Centre for Animal Law in which of the following cities in September 2017?
1) Bangalore 2) Jaipur
3) Hyderabad 4) Kochi
5) Chennai

4. Who is the author of the book "A Life of Adventure and Delight"?
1) Amish Tripathi
2) Amitav Ghosh
3) Cyrus Mistry
4) Akhil Sharma
5) Chetan Bhagat

5. Salahuddin Rabbani visited India recently. He is the Minister of Foreign Affairs of which of the following Asian countries?
1) Iran 2) Malaysia
3) Indonesia 4) Pakistan
5) Afghanistan

6. Which of the following countries funds the UNESCO King Sejong Literacy Prize?
1) Singapore 2) Thailand
3) South Korea 4) Japan
5) Philippines

7. Who suggested 10 Noble Commitments for global transformation at the 9th BRICS Summit in September 2017?
1) Xi Jinping 2) Jacob Zuma
3) Vladimir Putin
4) Narendra Modi
5) Michel Temer

8. Where is the famous 16th century Sidi Saiyyed mosque located? (Japan Prime Minister Shinzo Abe visited this historic mosque in September 2017)
1) New Delhi 2) Mumbai
3) Agra 4) Ahmedabad
5) Jaipur

9. Prime Minister Narendra Modi visited the Ananda Temple in Bagan city in September 2017. It is located in which of the following countries?
1) Nepal 2) Sri Lanka
3) Myanmar 4) Bhutan
5) Cambodia



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

జనరల్ అవేర్‌నెస్

10. Liliane Bettencourt, the world's wealthiest woman, passed away on September 21, 2017. She was heiress to L'Oreal, the world's largest cosmetics company based in:
1) Germany 2) France
3) UK 4) USA
5) Italy

11. Which Australian city hosted the Commonwealth Weightlifting Championships in September 2017?
1) Gold Coast 2) Perth
3) Sydney 4) Melbourne
5) Brisbane

12. Who is the author of the book "How India Sees the World-Kautilya to the 21st Century"?
1) Aparna Pande
2) Shyam Saran
3) Shivshankar Menon
4) Harsh V. Pant 5) Prashant Jha

13. Vnesheconombank or VEB is a development bank owned by the government of which of the following countries?
1) Brazil 2) Germany
3) Russia 4) South Africa
5) France

14. Jimmy Morales is facing corruption charges. He is the President of which of the following countries?
1) Mexico 2) Belize
3) Honduras 4) Guatemala
5) El Salvador

15. Sapar Isakov is the Prime Minister of which of the following countries?
1) Kyrgyzstan 2) Armenia
3) Belarus 4) Azerbaijan
5) None of these

16. Which country will host the 2019 edition of the Commonwealth (Youth, Junior and Senior) Weightlifting Championships?
1) England 2) Scotland
3) India 4) South Africa
5) Canada

17. Mark Beaumont set the world record by cycling around the world in just 79 days. He belongs to which of the following countries?
1) USA 2) UK
3) Australia 4) New Zealand
5) None of these

18. Which country won the South Asian Basketball Association (SABA) Under-16 Championship in Kathmandu in September 2017?
1) Nepal 2) Bhutan
3) Bangladesh 4) India
5) Maldives

KEY

1) 1 2) 2 3) 3 4) 4 5) 5
6) 3 7) 4 8) 4 9) 3 10) 2
11) 1 12) 2 13) 3 14) 4 15) 1
16) 3 17) 2 18) 4

How did you break this glass..

ACTIVE AND PASSIVE VOICE

In a sentence where the subject is the doer of the action, the verb is said to be in the active voice. In a sentence where the subject is the sufferer or receiver of the action, the verb is said to be in the passive voice.

Active Voice

Lions attacked the travellers.
Her beauty struck me deeply.

Passive Voice

The travellers were attacked by lions.
I was deeply struck by her beauty.

Rules to remember
(Changing Active into Passive)

» The object of Active voice becomes the subject of Passive voice.
» The verb splits into two ('be' form + v_3 form)
» The tense remains unchanged.
» The subject of active voice becomes the object of passive voice.
» It is added with a preposition 'By'.

Change of pronoun:

Active Voice		Passive Voice
I	→	Me
You	→	You
He	→	Him
She	→	Her
They	→	Them
We	→	Us
It	→	It

కాంపిటీటివ్ ఎగ్జామ్స్

ఇంగ్లిష్

Passive Voice without 'by+object'

If the subject of a sentence in active voice is vague/unclear/understood/unnecessary, we need not mention it in passive voice.

Ex: People speak English all over the world. (A.V)
English is spoken all over the world. (P.V)

The following four tenses cannot be changed into passive voice.

1) Future continuous tense
2) Present perfect continuous tense
3) Past perfect continuous tense
4) Future perfect continuous tense

→ In case of two objects (Direct object and Indirect object), Indirect object can be made the subject of the passive voice.

S V I.O. D.O.

Ex: They informed him the matter (A.V.)
He was informed the matter by him. (P.V.)

Changing Imperatives into P.V.
Let - Sub - be - v_3
(Commands /Orders)

Remember this.
Let this be remembered.
Pick up the stick.
Let the stick be picked up.

→ **(Requests)**
Please take your seat. (A.V.)
You are requested to take your seat. (P.V.)
Kindly grant me leave. (A.V.)
You are requested to grant me leave. (P.V.)

→ **(Advice)**
Study well (A.V.)
You are advised to study well. (P.V.)
Consult the doctor. (A.V.)
You are advised to consult the doctor. (P.V.)

Changing Infinitives and Gerunds

I want to buy a car (A.V.)
I want a car to be bought (P.V.)
She will have to complete the work (A.V.)
The work will have to be completed by her (P.V.)

Previous & Practice Questions

1. Identify the active form of the sentence. ***(TET-2014)***
"She likes being admired".
1) She likes to admiring others
2) She likes admiring others
3) She likes people admiring her
4) She would like if she admired others.

2. Identify the passive form of the sentence. ***(AP TET-2015)***
Everyone in the village liked Rip.
1) Rip liked everyone in the village
2) Rip was liked by everyone in the village
3) Everyone liked Rip
4) Rip was being liked by every one in the village

3. Identify the correct passive sentence. ***(TS TET-2017)***
1) A nice house is had by them
2) I am not fitted by my shoes
3) A Greek goddess is resembled by Sriya
4) The furniture was broken up for firewood

4. Identify the correct passive voice for the following sentence.
(TSPSC Gurukulam - 2017)
All the ministers will see the PM off at the airport.
1) The PM will seen be off at the air port by all the ministers
2) The PM will be see off by all the ministers at the airport
3) The PM will be seen off by all the ministers at the airport
4) The PM will be saw off all the ministers at the airport

5. How did you break this glass without using any tool?
(TSPSC Gurukulam - 2017)
1) How did the glass be broken without using any tool?
2) How is this glass broken by you without using any tool?
3) How would be this glass broken without using any tool?
4) How was this glass broken by you without using any tool?

6. The matter will have to be dealt with urgently.
1) We have to dealt with the matter urgently
2) We had to deal with the matter urgently
3) We will have to deal with the matter urgently
4) We will have to dealt with the matter urgently


KEY

1) 3 2) 2 3) 4 4) 3 5) 4 6) 3.

నిరంతర విద్యుత్‌పై హర్షం

ఆటోమెటిక్ స్టార్టర్లు తీయాలంటున్న అధికారులు

తిమ్మాపూర్ మనం న్యూస్: వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ అందించేందుకు అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసి ఆదివారం అర్ధరాత్రి నుంచి 24 గం.ల విద్యుత్ సరఫరాను ప్రారంభించారు. నిన్నటి వరకు 9 గంటల విద్యుత్‌ను అందించిన అధికారులు 24గం.లు విద్యుత్‌ను అందించేందుకు క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే దాదాపు 70 శాతం ఆటో స్టార్టర్ల తొలగింపు జరిగింది, 24 గంటల విద్యుత్ సరఫరాపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. తిమ్మాపూర్ మండలంలోని 20 గ్రామాలలోని అల్గునూర్ పరిధిలో 2 సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. వీటి పరిధిలో 1054 ట్రాన్స్‌పార్మర్లు ,2654 వ్యవసాయ కనెక్షన్‌లు ఉన్నాయి. నుస్తాపూర్ పరిధిలో 3 విద్యుత్ సబ్‌స్టేషన్‌లు నల్లగొండ, రేణుకుంట, నుస్తాపూర్ సబ్‌స్టేషన్‌లున్నాయి. వీటి పరిధిలో 1200 ట్రాన్స్‌పార్మర్లు ఉన్నాయి. 4500 వ్యవసాయ కనెక్షన్‌లున్నాయి. మన్నెంపల్లి సబ్‌స్టేషన్‌లలో 24 గం.ల విద్యుత్ సరఫరాను ఏర్పాటు చేశారు. విద్యుత్ సబ్‌స్టేషన్ కేపాసిటి 33.11 కేవి 5ఎమ్‌ఏలు ,టీటీఆర్‌లు కూడా ఏర్పాటు చేశారు. ప్రతి సబ్‌స్టేషన్‌లో 4,5 వరకు ఫీడర్‌లు ఏర్పాటు చేశారు. వాటి ద్వారా ఎలాంటి అవాతరం లేకుండా అధికారులు అన్ని ఏర్పాటులు చేశారు. నిరంతర విద్యుత్ దృష్టిలో పెట్టుకుని విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించారు. నిరంతర విద్యుత్ అందించాలంటే పెద్ద సమస్యగా మారిన ఆటోమెటిక్ స్టాటర్లను గుర్తించి 70 వరకు ఇప్పటికే



తొలగించారు. ఇంకా అక్కడక్కడా ఉన్నట్లు యితే స్వచ్చందంగా తొలగించాలని కోరుతున్నారు. లేకపోతే తామే తొగిస్తామని హెచ్చరించారు. లోపాలు లేకుండా విద్యుత్ సరపరా చేయాలి సాంకేతిక కారణాల పేరుతో రైతులను ఇబ్బందు లకు గురి చేయవద్దు, అప్పుడే పంటలకు సక్రమం గా నీరందే అవకాశముంటుంది.

ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది

మాదన సత్తయ్య.రైతు తిమ్మాపూర్ కల నెరవేరింది ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని నిరూపించుకుంది జనవరి 1 నుండి 24 గంటల విద్యుత్ ఇస్తామని చెప్పిన మాట ప్రభుత్వం నిలబెట్టుకుంది. విద్యుత్ సమస్య లేకుండా పోయింది.నిరంతర విద్యుత్ సరపరాతో రైతుల కల నెరవేరింది.









తిరెడ్డి తిరుపతిరెడ్డి తిమ్మాపూర్ గ్రామం

ప్రభుత్వం ఆదేశం మేరకు ప్రభుత్వ సంస్థ ఆదేశాల మేరకు సోమవారం నుండి వ్యవసాయానికి నిరంతరం విద్యుత్‌ను ప్రారంభించాం 24 గంటల విద్యుత్‌పై అవగాహన కల్పిస్తున్నాం. ప్రతీ ఒక్కరు విద్యుత్ బిల్లులు చెల్లించి సంస్థ అబివృద్ధికి సహకరించాలి ట్రాన్స్‌కో ఏఇ రవీందర్ విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించాం ప్రభుత్వం అందిస్తున్న నిరంతర విద్యుత్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి రైతులకు సమస్య లేకుండా చూస్తున్నాం.

బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

ప్రొఫెషనల్స్ అసోషియేషన్ జిల్లా కన్వీనర్ మాటేటి శంకర్

పెద్దపల్లి ప్రతినిధి,మనం న్యూస్: చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని పద్మశాలి అఫిషియల్స్ ప్రొఫెషనల్స్ అసోషియేషన్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మాటేటిశంకర్ డిమాండ్ చేశారు.పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలిలతోపాటు ఇతర బిసి కులాలకు చట్టసభల్లో ప్రవేశించేందుకు తగిన ప్రాధాన్యం లభించడం లేదన్నారు.రాజకియ అధికారం ద్వారానే ఆర్థిక,సామజిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇప్పటి వరకు బిసిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసి పదవులకే పరిమితం అయ్యారని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే,ఎంపి పదవులు జిసి జనాభాకు అనుగుణంగా పొందాలంటే చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించవలసిన అవశ్యకత ఉందన్నారు.చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు సాధనకు బిసిలో అన్ని కులాలతో ఐక్య ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు.నేల 12న గొదావరిఖనిలో జరిగే జిల్లా మహసభలకు



పద్మశాలి కులబాధవులు అధిక సంఖ్యలో హజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈసమావేశంలో నాయకులు సిరిసిల్ల జయరాములు, బూర్లలక్ష్మినారయణ,దాసి సురేందర్,బండారి రాజమల్లు,పులిహన్మండ్లు,ఎలిగేటి శంకర్,గుండేటి ప్రభాకర్,బూర్ల దామోదర్,డివిఎస్ మూర్తి,శ్యామల,రాజేందర్ తదితరులు పాల్గోన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



వీర్నపల్లి,మనం న్యూస్: వీర్నపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలోని పలు సిసి రోడ్డు పనులను సర్పంచ్ ముదుగుల సంజీవలక్ష్మి, మల్లేశం, ప్రారంభోత్సవం చేసినారు.ఇట్టి పని కాలనిలోని బెస్త శివరాజవ్వ ఇంటి నుండి జంగం అంజయ్య ఇంటి వరకు 170 మీటర్ల,ఎస్‌సి సబ్ ప్లాన్ నుండి 5లక్షల రూపాయలతో నిర్మించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గుగులోతు దేవేందర్ ఉప సర్పంచ్,గుగులోతు శ్రీరాం,టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ పాల్గోన్నారు.

క్రీడకారురాలికి ఆర్థిక సహాయం



బెల్లంపల్లి టౌన్, జనవరి 2, (మనం న్యూస్): బెల్లంపల్లి మండలంలోని చాకెపల్లి గ్రామానికి చెందిన జాతీయ క్రీడాకారిగా ఎంపికైన జాడి సుప్రీయకు మంగళవారం ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య 20 వేల రూపాయాలు ఆర్థిక సహాయాన్ని అందించారు. గత నెల హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన తెలంగాణ 3వ రాష్ట్రస్థాయి కెఎఐ ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబర్చి గోల్డ్‌మెడల్ సాధించింది. ఈ నెల 13, 14వ తేదిల్లో కలకత్తాలో జరిగే జాతీయ స్థాయి కరాటే పోటీలకు సుప్రియ ఎంపికైంది. బెల్లంపల్లి నుండి సుప్రియ ఎంపిక పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాజనర్సు తదితరులు పాల్గోన్నారు.

బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజీనామా



గన్నేరువరం జనవరి02 మనం న్యూస్: గన్నేరువరం మండలకేంద్రంలో బిజెపి మండల ప్రధానకార్యదర్శి బుర్ర రాజ్‌కోటి గౌడ్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మండల కేంద్రంలో విలేఖరుల సమావేశంలో తెలిపారు.ఈ సమావేశంలో రాజ్‌కోటి మాట్లాడుతూ బిజెపి పార్టీలో 2010లో చేరానని అప్పటినుండి 2015 వరకు గన్నేరువరం గ్రామ ప్రధానకార్యదర్శిగా పని చేసానని,గన్నేరువరం మండలం ఏర్పడిన తర్వాత నా శ్రమను గుర్తించి 2017 ఏప్రిల్‌లో మండల ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నారని ఇటీవలి కాలంలో గన్నేరువరం మండలంలో బిజెపి పార్టీలో అనేక వర్గాలు ఏర్పడ్డాయని మరియు అనేక కారణాల వల్ల నేను బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నానని తెలిపారు.

జంగపెల్లి ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ రోడ్డు ప్రమాదంలో మృతి



గన్నేరువరం జనవరి 02 మనం న్యూస్: గన్నేరువరం మండలం జంగపెల్లి గ్రామంలోని మణి పబ్లిక్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ చిలువేరి తిరుపతి (40) మంగళవారం రోజున తెల్లవారుజామున తన స్వంత వాహనమైన టాటాఏసిలో పేపర్ ట్రాన్స్‌పోర్ట్ చేయడానికి వెళ్తూ ప్రమాదవశాత్తూ నుస్తులాపూర్ హైవే రోడ్డు లోని కల్వర్ట్‌ను ఢీకొట్టాడు వెంటనే ఆసుపత్రికి తరలించేలోపే మృత్యువాత పడ్డాడు. ఇతనికి ముగ్గురు కూతుళ్ళు ఈయన మృతి పట్ల మండలంలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు సంతాపం తెలుపుతూ మంగళవారం రోజున పాఠశాలలు బంద్ నిర్వహించారు.

ప్రతి యువకుడు ఒక మొక్కని నాటాలి




గన్నేరువరం జనవరి 02 మనం న్యూస్: గన్నేరువరం మండల నూతన ఎస్ఐ గా భాద్యతలు స్వీకరించిన బి వంశీకృష్ణ గారికి యువజన సంఘాలు బహుకరించిన మొక్కని ఈ రోజున ఉదయం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కని నాటారు.ఈ సందర్భంగా ఎస్ఐ గారు మాట్లాడుతూ ప్రతిఒక్క యువకుడు విధిగా మొక్కను నాటాలని, పర్యావరణాన్ని కాపాడాలని మండలంలోని అన్ని గ్రామాల్లోని యువజన సభ్యులందరు మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంజయ్య,కానిస్టేబుల్ వినోద్ పాల్గొన్నారు.

17న నిర్వహించే స్కీం వర్కర్ల దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

వాంకిడి జనవరి 02 మనం న్యూస్ :ఈనెల 17న నిర్వహించిఏ స్కీం దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు నాయకుడు దుర్గం దినకర్ కోరారు. మంగళవారం వాంకిడి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పిహెచ్ఎన్ థెరిస్సాకు సమ్మె నోటిసి ఇచ్చిన అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా వివిధ స్కింలో పనిచేస్తున్న అంగన్‌వాడీలు, మదాహ్న భోజన కార్మికులు, ఆశావర్కర్లు, సర్వశిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న వారందరిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ 18వేలు ఇవ్వాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈనెల 17న నిర్వహించే స్కీం వర్కర్ల సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

అభివృద్ధి పథంలో మంచిర్యాల నియోజకర్గం

ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు

మంచిర్యాల, జనవరి 2, (మనం న్యూస్): మంచిర్యాల నియోజకవర్గాన్ని తమ హయంలో అభివృద్ధి పథంలోకి తీసుకవచ్చానని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు. మంగళవారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్లంపల్లి, గూడెం ఎత్తిపోతల, రాళ్ళవాగు,తదితర ప్రాజెక్టులు తమహయంలోనే జరిగాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు చేపట్టిందన్నారు. నియోజకర్గంలో మోడల్‌స్కూల్స్, మైనార్టీలకు, క్రైస్తవులకు, కుల సంఘాలకు రిడింగ్ రూం ఏర్పాటు కోసం నిధులను కేటాయించడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ కోసం 14.28 కోట్ల రూపాయాలు, మిషన్ భగీరథ కోసం 47.50 కోట్ల రూపాయాలు, మిషన్ భగీరథ పైప్‌లైన్స్‌ల కోసం 210 కోట్ల రూపాయాలు, బోర్‌వెల్స్ కోసం 1.20 కోట్ల రూపాయాలు, బిల్డింగ్స్ కోసం 29.87 కోట్ల రూపాయాలు, సిఎస్ఆర్ షాప్ పనుల కోసం 2.75 కోట్ల రూపాయాలు, మంచిర్యాల ఎంపీఎల్టీపై పనుల కోసం 32.44 కోట్ల రూపాయాలు, గోదావరి పుష్కరాల అభివృద్ధి కోసం 9.51 కోట్ల రూపాయాలు, బ్రిడ్జి పనుల కోసం 6.75 కోట్ల రూపాయాలు, నంబాల లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం 1.62 కోట్ల రూపాయాలు, డబుల్‌బెడ్ రూం ఇండ్ల కోసం 8.25 కోట్ల రూపాయాలు కేటాయించినట్లు పేర్కొన్నారు. అదే విధంగా నియోజకర్గంలో రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ 24 గంటల విద్యుత్ సరఫరాతోపాటు, సిబ్బందికి ప్రత్యేక ఇంక్రిమెంట్ హామీని ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా తెలంగాణ ముఖ్యమంత్రి షాదీముబారక్, కళ్యాణలక్ష్మీ తదితర పథకాలను చేపట్టడం జరిగిందన్నారు. బంగారు తెలంగాణ ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేయడం జరిగిందన్నారు. కొంత మంది ఓర్వలేకనే తమపై బురదజల్లె ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు అభివృద్ధిని గమనిస్తునే ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బగ్గం రవికుమార్,సునీల్‌రావు, యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం


ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ ఐకేపీ సిబ్బంది

మందమర్రి, జనవరి 2, (మనం న్యూస్): మందమర్రి మున్సిపాలిటిగా స్వచ్ఛా మున్సిపాలిటిగా తీర్చిదిద్దుతామని మందమర్రి మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టినా స్వచ్ఛా సర్వేక్షన్‌లో కార్యక్రమంలో భాగంగా మున్సిపల్, ఐకేపి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇళ్ళలోని తడి చెత్తాను, పొడి చెత్తను వేరు వేరు చేసి, తమ కాలనీల్లోకి వచ్చే పారిశుధ్ద్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించలని, అనారోగ్యాపాలు కాకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇండ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోని బహిరంగ విసర్జనకు స్వస్తి చేప్పాలని ఆయన సూచించారు. అనంతరం సింగరేణి పాఠశాల నుండి పలు కార్మిక కాలనీల్లో స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గంగాధర్, ఐకేపి శ్రీధర్, శంకర్, సిబ్బందితో పాటు, సింగరేణి విద్యార్థిని, విద్యార్థులు పాల్గోన్నారు.

ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహ పూరిత సంబంధాలు ఉండాలి

ఎస్సై పాడి రాజిరెడ్డి

భీమారం, జనవరి 2, (మనం న్యూస్): ప్రజలకు, పోలీసులకు మధ్య స్నేహ పూరిత సంబంధాలు ఉన్నప్పుడే నేరాలు అదుపులో ఉంటాయని, నేరాల అదుపుకు తన వంతుగా సహకరించాలని ఎస్సై పాడిరెడ్డి పేర్కోన్నారు. మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని బురుగుపల్లిలో జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో గ్రామాల్లో దొంగల బెడద ఎక్కువగా ఉందని, వారి నుండి గ్రామాన్ని రక్షించాలంటూ పలుమార్లు ఫిర్యాదులు వచ్చాయని అన్నారు. అపరిత వ్యక్తులు మీ చుట్టు ప్రక్కల సంచరించినా, అనుమానదస్పం దగా తటస్థ పడ్డా వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని, గ్రామాల్లోని యువకులు, ప్రజలు చెడు వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును అంధకారంలోకి చేసుకోవద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఎం.సంపత్‌తో పాటు, గ్రామ ప్రజలు, పాల్గోన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

జన్నారం, జనవరి 2, (మనం న్యూస్): ప్రభుత్వ పరిధిలోని సర్వశిక్ష అభియాన్, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకాల్లో పనిచేస్తున్న వారిని కార్మికులు గుర్తించి కనీస వేతనాన్ని అందజేయాలంటూ ఈ నెల 17న సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు పోతు శంకర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై దేశవ్యాప్త సమ్మె చేస్తున్న సిఐటియుకు మద్దతూగా అన్ని కార్మిక సంఘాలు అధిక సంఖ్యలో పాలోని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చన్న, ఎఎన్ఎంలు నీరజ, లక్ష్మీ, అంజం బేగం, సిఐటియు నాయకులు అంగన్‌వాడీలు తదితరులు పాల్గోన్నారు.

బహుజన తెలంగాణ సాధనే బీఎస్‌పీ లక్ష్యం

తుంగపిండి రమేష్


ప్రచారం నిర్వహిస్తున్న బి.ఎస్.పి నాయకులు

మందమర్రి, జనవరి 2, (మనం న్యూస్): బహుజన తెలంగాణ సాధనే బిఎస్‌పి లక్ష్యంగా ముందుకు పోతుందని దానికి తెలంగాణ ప్రజలంత తమ సహయ సాహకారాలు అందించాలని బిఎస్‌పి నాయకుడు తుంగపిడి రమేష్ పేర్కోన్నారు. మంగళవారం స్థానిక ప్రణహిత కాలని (షిర్కె) లో ఇంటింటికి బి.ఎస్.పి అనే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈసందర్బంగా రమేష్ మాట్లాడుతు కెంద్రంలో బి.జే.పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పడినుండి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని, వారి వివక్ష పూరిత అత్యాచార విన్యాసాలకు అడ్డుకట్ట లేకుండా పోతుందని, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలు పక్కనబెట్టి తప్పుదోవ పట్టించే విధంగా ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని పేర్కోన్నారు. బిఎస్పీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బహుజన తెలంగాణ సాధన కోసం బహెన్ కుమారి మాయవతి కృషి చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ, అప్రజాస్వామి, అనైతిక ప్రజావ్యతిరేక విధానాల ప్రభుత్వాన్ని మునుపెన్నడు చూడలేదని, మాటలు తప్ప, చేతల్లో చేయని ముఖ్యమంత్రి కేసీఆర్ అని మండిపడ్డారు. బిఎస్పీ అధికారంలోకి రావడం కోసం కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేస్తామని ఆయన అన్నారు. అనంతరం షిర్కే కాలనీలో గడో ప్రతులను అందిస్తూ, ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి


గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మందమర్రి, జనవరి 2, (మనం న్యూస్) : ఈ నెల 6, 7వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర మున్సిపల్ ఎంప్లయిస్ వర్కర్స్ యూనియన్ రెండవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల రాజలింగు తెలిపారు.అనంతరం మున్సిపల్ ఆవరణలో మహాసభ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఎదుర్కోంటున్న సమస్యలపై ఎంప్లాయిస్ యూనియన్ ఎనలేని పోరాటాలు చేస్తుందని, కార్మికుల వేతనాలు పెంపుదల, జీవో నెంబర్ (14)ను అమలుపై ఈ మహాసభల్లో చర్చిండవం జరుగుతుందని, చర్చించి పోరాట కార్యక్రమాలను రూపొందించడం జరుగుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లో జరిగే 2వ మహాసభకు జిల్లాలోని కాంట్రాక్టుకార్మికులు అధిక సంఖ్యలో హజరైమహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిప్పకుర్తి రాజలింగు, గోరె లక్ష్మీ, సంపత్, విజయ్, కాంట్రాక్టు కార్మికులు పాల్గోన్నారు.

రంగపేటలో ఇంటింటికీ పీఎస్ఆర్


ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మంచిర్యాల, జనవరి 2, (మనం న్యూస్): మంచిర్యాల జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు సతీమణి కొక్కిరాల సురేఖ రంగపేటలో ఇంటింటి పిఎస్ఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలనుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులోని ప్రజలు తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, పరిసరాల పరిశుభ్రతపై మున్సిపాలిటి సిబ్బంది తగు రితిన స్పందించడం లేదని ఫిర్యాదు చేశారు. అదే విధంగా తాము 20 ఏండ్ల నుండి అద్దె ఉంటామని, ఇంత వరకు ఏ పార్టీ తమకు ప్లాట్లు కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఏండ్లు గడిచినా తమ సమస్యలు ఏ నాయకులు పట్టించుకోవడం లేదని పేర్కోన్నారు. ఈ సందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల సమస్యలను తీర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు గాండ్ల సత్తమ్మ, పడాల మాధవి, ఎన్ఎస్‌యుఐ నాయకులు ఎ.రవికుమార్, తాజ్, షకీల్, రమేష్, పెంట రజిత-రమేష్, పడాలశ్రీనివాస్, ఇజ్జగిరి శంకర్, వనిత తదితరులు పాల్గోన్నారు.

అనుమతులు లేని కట్టడాలు కూల్చివేత

బెల్లంపల్లి టౌన్, జనవరి 2, (మనం న్యూస్): బెల్లంపల్లి పట్టణంలోని కాల్‌టెక్స్ ఏరియాలో మున్సిపల్ అనుమతులు లేకుండా కట్టడాలు నిర్మిస్తున్నా నిర్మాణాలను మంగళవారం మున్సిపల్ కమీషనర్ రాజు, సిబ్బంది ఆధ్వర్యంలో కట్టడాలను కూల్చివేశారు. రిజిస్ట్రేషన్ పత్రాలను తీసుకవచ్చి మున్సిపల్ అనుమతులు పొందాలని భూ యాజమానులకు సూచించారు. రిజిస్ట్రేషన్ పత్రాలను జతపర్చి,లేవుట్‌లు అనుమతులు పొందాలని, లేని పక్షంలో చట్టరిత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

మంచిర్యాలలో చోరీ



మంచిర్యాల ప్రతినిధి, జనవరి 2, (మనం న్యూస్); మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో సోమవారం రాత్రి చోరీ జరిగింది. వివరాల్లోకి వెలితే కాశిపాక అంజయ్య అను వ్యక్తి తన బిడ్డను తీసుకరావడానికి ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్ళగా అదే రాత్రి సుమారు 90 వేల రూపాయాలు, సుమారు 21 తూలాల బంగారు ఆభరణాలు దొంగతనం జరిగినట్లు ఆయన పేర్కోన్నారు. చుట్టుప్రక్కల వారు జరిగిన విషయాన్ని అతన్ని సమాచారం అందించడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని జాగిలాలను రప్పించి పరిశీలించారు. ఈ సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో మంచిర్యాల ఎసిపి గౌస్ బాబా, సిఐ వేణు చందర్, ఎస్సై సతీష్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

ఎస్పీయం బిడ్లుదాఖలుకు ఐటీసీ, జేకే పేపర్‌మిల్ ముందుకు...

● కార్మికులు ఎదురుచూపులు ఫలించేనా... ● ఎస్పీయం కార్మికులకు మంచిరోజులు... ● పేపర్‌మిల్లును శుభ్రం చేయడానికి శ్రమదానం
ఐఆర్‌పికి ప్రభుత్వ సహాయ వివరాలు అందజేత... ● నూతన సంవత్సర కానుకను ప్రభుత్వం అందిస్తుందా

కాగజ్‌నగర్ జనవరి 02 మనం న్యూస్: తెలంగాణలోనే అతి పెద్ద పేపర్‌మిల్ అయిన ఎస్పీయం పేపర్‌మిల్ మూతపడింది. కంపెనీలు నమ్ముకొని బ్రతుకున్న కార్మికులు ముడున్నర సంవత్సరాల నుండి చితికిపోయిన భతుకులకు మంచిరోజుల రానున్నాయనే వార్త ఎస్పీయం కార్మికుల్లో చిగురిస్తున్నాయి. పేపర్ మిల్లు ఎప్పుడు తెరుస్తుందాని కండ్లకు వత్తులు పెట్టుకొని కార్మికులు ఎదురుచూస్తున్నారు. కుమంభీం జిల్లాకు మకుటంగా ఉన్న ఎస్పీయం పేపర్‌మిల్ మూతపడి వేల మంది కార్మికులు ఇబ్బందిపడ్డారు. ఇక ఎస్పీయం కార్మికులకు మంచిరోజులు రానున్నాయి. ముతపడ్డ ఎస్పీయం పునరుద్దరణకు ప్రభుత్వం వేగవంతంగా చర్యలు పట్టింది. అందులో భాగంగా మిల్లును నూతన పారిశ్రామిక విధానంలోకి తీసుకరావడానికి చర్యలు తీసుకుంటుంది. మరో వారం రోజుల్లో మిల్లును పరిశీలించడానికి బడా పారిశ్రామికవేత్తలు రానున్నారట్లు సమాచారం. ఈ మేరకు ఎన్‌సిపిసిఎల్‌టి హైదరబాద్ బెంచ్‌లో దివాల ప్రక్రియ ఉంది. అయితే దీనిని కొనుగోలు చేయడానికి ఐటిసి, జెకె పేపర్‌మిల్ బిల్లులు దాఖాలు చేయనున్నట్లు సమాచారం. బిల్లులు దాఖాలు అయితే కాగజ్‌నగర్‌కు మంచి రోజులు వచ్చినట్లే అవుతుందని పలువురు అంటున్నారు. ఎస్పీయంను సందర్శించేందుకు వస్తున్న బడా పారిశ్రామికవేత్తల కోసం మంగళవారం నుండి కార్మికులు శ్రమదాన కార్యక్రమాన్ని చెపట్టారు. పేపర్ మిల్లు తెరవడానికి ముందుకు వచ్చే కంపెనీలకు అన్ని రాయితీలు కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించిన తరుణంలో ఇక పేపర్‌మిల్ సైరన్ మోగుతుందని కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే బడాపారిశ్రామికవేత్తలు ముందుకు రావడం శుభపరిణామంగా పలువురు పరిగనిస్తున్నారు. ఇప్పటికే ఐఆర్‌పికి ప్రభుత్వ సహాయ వివరాలు అందజేశారు. నూతన సంవత్సరంలో కాజగ్‌నగర్ పేపర్‌మిల్ తెరవాలని అందరం ఆశిద్దాం.


పేపర్‌మిల్లులో శ్రమదానం చేస్తున్న కార్మికులు

క్రీడాకారిణికి ఆర్థిక సహాయం అందజేత


ఆర్థికసహాయం అందజేస్తున్న దృశ్యం

బెల్లంపల్లి, జనవరి 2, (మనం న్యూస్): చాకెపల్లి గ్రామానికి చెందిన జాడి సుప్రియకు జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎంపికైనందున మంచిర్యాల టిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘం టిఆర్ఎస్‌వి జిల్లా కో-ఆర్డినేటర్ బడికెల శ్రావణ్ తండ్రి జ్ఞాపకార్థం సుప్రియకు 5 వేల రూపాయాల ఆర్థిక సహాయాన్ని అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీలకు సుప్రియ ఎంపిక కావడం అభినందనీయ అని, ఇలాంటి వారికి ఆర్థికంగా సహాయం చేస్తే తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటుతారని అన్నారు. అలాగే ఇలాంటి వారికి చేయూత కోసం టిఆర్ఎస్‌వి ఎప్పుడు ముందుంటదని ఆయన పేర్కొన్నారు. ఆయనతో పాటు కరాటే మాస్టర్ ఆవుల రాజనర్సు, టిఆర్ఎస్‌వి నాయకులు కలాలీ రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.

బావిలో దూకి మహిళ ఆత్మహత్య


సోమ సత్తెమ్మ

మల్లాపూర్, జనవరి 02, మనం న్యూస్: మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన సోమ సత్తెమ్మ (60) అనే మహిళ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీష్ మంగళశారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు గత కొద్ది రోజుల నుండి మానసిక పరిస్థితి సరిగా లేదని గ్రామ శివారులోని కాసారపు లచ్చయ్య గౌడ్ వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు భర్త లింగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాపు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

బిఎస్ఎన్ఎల్ వినియోగదారుల సమావేశం

మల్లాపూర్, జనవరి 02, మనం న్యూస్: మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ వినియోగదారులందరూ సమావేశమై బిఎస్ఎన్ఎల్ సేవలకు సంబంధించి తదితర విషయాలపై చర్చించుకున్నారు. అనంతరం వినియోగదారుల సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా శంకర్, ఉపాధ్యక్షుడిగా కల్లెడ రాజేశ్‌లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. అలాగే 16 మందితో కూడిన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

కొడిమ్యాల,మనం న్యూస్: మండలంలోని నమిలికొండ గ్రామానికి చెందిన కడారి రఘుపతి రెడ్డి,కొమిటి లచ్చయ్య లకు చెందిన వరి,శనగ,పత్తి పంటలను మండల వ్యవసాయాధికారిణి జ్యోతి మంగళవారం పరిశీలించారు.చలికాలంలో వరినారు మడిలలో రాత్రిపూట నీరు తీసివేసి మరల ఉదయం నీరు నింపుకోవాలని,వరినారు మళ్ళల్లో జింకు లోపానికి గాను 2గ్రాముల జింకు సల్ఫేట్ ద్రావాణాన్ని పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

వైభవంగా పుష్పార్చన యాగం

మల్లాపూర్, జనవరి 02, మనం న్యూస్: మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా పుష్పార్చన యాగాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. తిరుపతి దేవస్థాన అర్చకులు శ్రీనివాస్ రాఘవాచార్యుల పర్యవేక్షణలో కన్నుల పండువగా పుష్పర్చన యాగాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా మండపాన్ని అలంకరించి సాంప్రదాయ బద్ధంగా విశ్వక్సేన ఆరాధన, పుణ్య వచనం, పంచోపనిషత్ అష్టోత్తరాలతో వేద మంత్రాల మద్య జరిపించారు. కాగాపుష్పా యాగాన్ని తిలకించి భక్తులు తరించిపోయారు. పుష్పార్చన కార్యక్రమం చేపట్టడం వల్ల పాడిపంటలు బాగా పండి ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని వేదపండితులు భక్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు లక్ష్మణాచార్యులు, ప్రశాంత్ శర్మ, రామకన్నన్, అమర నాథచార్యులు, ఆలయ అర్చకులు వోద్దిపర్తి వెంకట రమణాచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


స్వామి వారికి పుష్పార్చన చేస్తున్న అర్చకులు

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి రూరల్, జనవరి 2, (మనం న్యూస్): గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే.. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని.. గ్రామాల అభివృద్ధి కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక పథకాల ద్వారా ముందుకు పోతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మంగళవారం మండలంలోని బూదకుర్ద గ్రామంలో మిషన్ కాకతీయ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా చెరువులు విస్తీర్ణమై నీళ్ళు ఎక్కువగా నిలిచినట్లయితే కుల వృత్తులకు మనగడ చేకూరుతుందని, అందుచేతేనే కేసీఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకం ప్రవేశ పెట్టిందని, అందులో భాగంగా బుదకుర్ద గ్రామంలో 31 లక్షల రూపాయాల వ్యయంతో చెరువు పూడికతీత కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ నర్సింగరావు, ఎంపీపీ సుభాషరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పునుగోటి కృష్ణారావు

కొడిమ్యాల,మనం న్యూస్: కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు వరం ముఖ్య మంత్రి సహాయనిధి అని తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పునుగోటి కృష్ణారావు అన్నారు.మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్ ద్వారా మంజూరు అయిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మంగళవారం అందజేశారు.రాంసాగర్ గ్రామానికి చెందిన ఆకునూరి రాజయ్య హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా అతని భార్య ఆకునూరి లక్ష్మికి రూ 60వేలు,నర్సింహుల పల్లె గ్రామానికి చెందిన అంజయ్యకు రూ 12వేలు, కొండాపూర్ గ్రామానికి చెందిన రాయనర్సుకు రూ 11వేల500,వనితకు రూ 15వేలు,కాసారంకు చెందిన జెెట్టి లక్ష్మీకి రూ 60వేలు గల చెక్కులను అందజేశారు. ఇక్కడ నర్సింహులపల్లె సర్పంచ్ ఏగుర్ల తిరుపతి, రాంసాగర్ సర్పంచ్ గంగాధర్,నాయకులు పులి వెంకటేశ్, లబ్దిదారులు ఉన్నారు.


లబ్దిదారులకు చెక్కులను అందిస్తున్న కృష్ణారావు

కాసులంతా ఐక్యతతో ఉండాలి

బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న
మున్నూర్ కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

జన్నారం, జనవరి 2, (మనం న్యూస్): కాపు కులస్తులందరూ ఐక్యతతో ఉంటూ వారి ఆర్థిక, రాజకీయ ఎదుగుదల కోసం సమిష్టిగా ఉండాలని బిసి సంక్షేమశాఖ మంత్రి జోగురామన్న పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మున్నూర్ కాపు సంఘం 2018 క్యాలెండర్‌ను మంత్రి జోగురామన్న సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బిసిల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని, ప్రభుత్వ పథకాలను బిసి కులస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కాపు కులస్తులు ఐక్యమత్యంతో ఉంటూ,వారి అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల అధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు తోకల సురేష్, మండల నాయకులు గోపి, సత్యనారాయణ, కొండపురం శ్రీనివాస్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత




మల్లాపూర్, జనవరి 02, మనం న్యూస్: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పనిచేస్తున్న కమ్ముల సురేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కోలుకోలేని స్థితిలో ఉండగా 2006-07 సంవత్సరంకు చె ందిన ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు ఆర్థిక సహాయన్ని అందజేశారు. కాగా తమ వంతు సహాయంగా రూ 10 వేల 600 లను జమచేసి సురేశ్ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు. అందించిన వారిలో రంజిత్, షబ్బీర్, శివకుమార్, అనిల్ తదితరలున్నారు.

అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం

ఎస్పీ అనంత శర్మ

మల్లాపూర్, జనవరి 02, మనం న్యూస్: మండల కేంద్రంలో జరిగిన సంఘటనలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్పీ అనంత శర్మ మంగళవారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో పర్యటించి అనుమానిత వ్యక్తులు, గ్రామాల్లోని పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈయన వెంట డీఎస్పీలు నల్ల మల్లారెడ్డి, ప్రతాప్, సిఐ రాజశేఖర రాజు, ఎస్ఐ సతీష్ తదితరులు ఉన్నారు.


మల్లాపూర్‌లోని పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ అనంతశర్మ

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదాం



జగిత్యాల టౌన్, జనవరి 02 (మనం న్యూస్)ః జగిత్యాల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావల్సిన అవసరం ఎంతైన ఉందని జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆరో వార్డులో చెత్త ఉన్న ప్రదేశాన్ని శుభ్రపరచి ముత్యాల ముగ్గులు వెశారు.ఈసందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించడం జరుగుతుందని దీనిలో భాగంగా పరిశుభ్రం చేసిన ప్రాంతాలలో చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు.ఇంటిని ఎలా శుభ్రంగా ఉంచుకుంటామో అలాగే మన పరిసర ప్రాంతాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.వార్డులో ఎలాంటి సమస్యలున్నా జగిత్యాల సిటిజన్ బడ్డీ యాప్ ద్వారా చేసుకుంటే వెంటనే పరిష్కరించగలమని విజయలక్ష్మి తెలిపారు.

ప్రజలకు పారిశుద్యంపై చైతన్యపరచడంతోపాటు స్థిరమైన బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత పట్టణంగా సాధించడమే లక్ష్యమని చెప్పారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2018లో లక్షా ్యలను అధిగమిస్తామని అన్నారు.పట్టణంలోని ఇండ్ల యజమానులు, హోటల్‌లు, వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, కళాశాలలు, కళ్యాణ మండపాల యజమానులు బహిరంగ ప్రదేశంలో చెత్త పడేయకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే నిశేదిత ప్లాస్టిక్ కవర్‌లను వాడకూడదని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, కౌన్సిలర్‌ల లక్ష్మి మల్లేశం, కోండ్ర విజయలక్ష్మి రెడ్డి, బండారి వాణి రాజరెడ్డి, సానిటరీ ఇన్సిపెక్టర్ వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

జగిత్యాల,జనవరి 02 (మనం న్యూస్)ః ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జగిత్యాల నియోజకవర్గ తెరాస ఇంచార్జి డా॥ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక తెరాస పార్టీ కార్యాలయంలో జగిత్యాల పట్టణానికి చెందిన 11 మందికి ముఖ్య మంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ. 3.40 లక్షల విలువగల చెక్కులను సంబందిత లబ్దిదారులకు అందజేశారు.ఈసందర్భంగా సంజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేని ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం ఒక్క తెరాస ప్రభుత్వానికే దక్కిందని, ఉద్యోగులకే కాకుండా పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.ఈకార్యక్రమంలో పట్టణ తెరాస అధ్యక్షులు గట్టు సతీష్, ఉపాధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్‌రావు, జగిత్యాల పట్టణ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు రాచర్ల విజయ్, పట్టణ మహిళా అధ్యక్షురాలు కచ్చు లత, తదితరులు పాల్గొన్నారు.



సమతా సైనిక్ దళ్ వాహనాలపై దాడి అమానుషం

జగిత్యాల టౌన్,జనవరి 02 (మనం న్యూస్)ః మహారాష్ట్ర పూనేలోని బీమాకోరేగామ్‌లో యుద్దం చేసి గెలిచిన మహర్ (ధళిత) సైనికుల విజయోత్సవ దివస్‌కు హాజరయ్యేందుకు గోరేగావ్ గ్రామానికి తరలివెల్లిన సమతా సైనిక్‌దళ్ వాహనాలపై భజరంగ దళ్ దాడిచేయడం సిగ్గు చేటని అంబెడ్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ముద్దం ప్రకాశ్ అన్నారు.విజయోత్సవ దివస్‌ను జరుపుకునేందుకు దేశం నలుమూలల నుండి వేలాదిమంది తరలి వెల్లిన ఆలిండియా అంబెడ్కర్ యుజవన సంఘం సమతా సైనిక్ దళ్ వాహనాలపై దాడిచేయడం పిరికిపందల చర్యగా అభివర్ణించారు. అనాధిగా వస్తున్న సంప్రదాయాన్ని అప్పటి ఘన చరిత్రను దేశం నలుమూలలా చాటిచెప్పి దళితులు కూడా అపర పరాక్రమ వంతులైన సైనికులేనని, దేశ నలుమూలలకు చాటి చెప్పేందుకు వెళ్ళడాన్ని జీర్ణించుకోలేని మనువాదులు ఈ చర్యకు ఒడి గట్టారన్నారు.

ఇంకుడు గుంతల కార్యక్రమం పై ప్రజలకు అవగాహన సదస్సు

ఇల్లందకుంట –మనంన్యూస్ (జనవరి2)ః మండలంలోని బుజునూరు గ్రామంలో సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ రామంచ రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఇంకుడు గుంతలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక ఇంకుడుగుంత నిర్మించుకొని నీటిని నిల్వచేసి భూగర్భజలాలను పెంచాలని ఆయన సూచించారు. నీటిని నిల్వ చేసి భావితరాలకు అందించాలని ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల పద్మ, గ్రామజ్యోతి కమిటిసభ్యులు ,పంచాయతి కార్యదర్శి శ్రావణ్‌కుమార్, రాజేందర్ అనిత, తిరుమల తదితరులు ఉన్నారు.

మున్నూరు కాపు ప్రతినిధులకు ఘన సన్మాణం

మెట్‌పల్లి టౌన్, జనవరి 02, మనం న్యూస్: బిసీ ఐక్య సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మున్నూరు కాపు యువత ప్రతినిధులను ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల శంకర్, జిల్లా కార్యదర్శిగా నియామకమైన గోల్కొండ పవన్ కుమార్‌లను సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు అందె మారుతిబాపుజీ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాపుజీ మాట్లాడుతూ విద్య, ఉపాధి, ఆర్థిక,రాజకీయ, సామాజిక రంగాల్లో బిసీలు ఎదగాలని ఆయన కోరారు. వివిధ రంగాల్లో ఎదుగుతున్నబిసీలను తమ సంస్థ ద్వారా సన్మానించి ప్రొత్సహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలోబిసి నాయకులు వనతడుపుల నాగరాజు, పుప్పాల నగేశ్, మార్గం నరేశ్ కుమార్, కోట శివకుమార్, మశ్చేందర్, లక్ష్మినారాయణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ సబ్సిడీ ట్రాక్టర్‌కు దరఖాస్తులు ఆహ్వానం...

కోనరావుపేట, జనవరి 2 (మనం న్యూస్): మండలంలో ఎస్టీ కులాల నుంచి సబ్సిడి ట్రాక్టర్ పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వెంకట్రావమ్మ తెలిపారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ గతంలో వ్యవసాయ శాఖ నుంచి యాంత్రాలు పొందేందుకు ప్రకటించిన పత్రటనలో కొన్ని మార్పులు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. 8 జనరల్ కేటాగిరిలో కస్టమ్ హైరింగ్ సెంటర్ వరి పంట ప్యాకేజీ (పెద్ద) కేటాయించడం జరిగిందన్నారు. దీనికి బదులుగా 6 జనరల్‌కు మాత్రమే కేటాయించడం జరిగిందనీ, దీనిని రైతులు గమనించగలరనీ ఆమె కోరారు. 1 ఎస్సీ గ్రూప్‌కు బదులుగా 1 ఎస్టీ గ్రూపుకు ట్రాక్టర్ కేటాయించడం జరిగిందనీ, అర్హులైనా రైతులు ఈ నెల 6 లోపు దరఖాస్తులను మండల పరిషత్ కార్యాలయంలో అప్పజేప్పాలన్నారు. ఏమైనా సందేహాలుంటే నేరుగా తమను సంప్రదించాలన్నారు.

టీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ....



కోనరావుపేట, జనవరి 2 (మనం న్యూస్): కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం టీటీఎఫ్ నూతన సంత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించినట్లు ఆ శాఖ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇక్కడ ఆయన మాట్లాడుతూ కామన్ సర్వీస్ రూల్స్ రూపొందించి, అమలు చేయాలన్నారు. అదేవిధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దించాలన్నారు. భాషా పండితుల అప్‌గ్రేడింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవేందర్‌రావు, శారద, రాష్ట్ర కౌన్సిలర్ పి. రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, ఎన్ దేవేందర్, జిల్లా నాయకులు దేవదాస్, జ్ఞానోభ, శంకర్ , శ్రీనివాస్, వేణు, నరేందర్, బి.రెడ్డి, యూసుపోద్దీన్‌లు ఉన్నారు.

కార్పోరేట్,ప్రైవేట్ ఆస్పత్రుల దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్ ప్రెస్‌క్లబ్,మనం న్యూసః నేడు తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం ఆద్వర్యంలో కార్పోరేట్,ప్రైవేట్ ఆసుపత్రుల్లో సేవలను బంద్ చేయాటాన్ని నిరసిస్తూ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ప్రజాఆరోగ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సంపత్ మాట్లాడుతూ కార్పోరేట్ ప్రైవేట్ ఆసుపత్రుల ఆగడాలను ఆరికట్టాలంటే మేడికల్ కౌన్సిల్ ఆప్‌ఇండియాను రద్దు చేయటమే సరైన నిర్ణయమని అన్నారు. ఇందువలన పేద,మద్యతరగతి ప్రజలకు వైద్యం చౌకగా లభిస్తుందన్నారు. ఎమ్‌సిఐ నియమ నిబంధనల ప్రకారం రొగులకు అన్ని పరిక్షలు అవసరం లేకున్నా కార్పోరేట్,ప్రైవేట్ ఆసుపత్రుల ఇష్ట రాజ్యం ములంగా రకరకాల పరక్షలు,ఆనవసర అపరేషన్లతో రొగులకు తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని అన్నారు.జాతీయ మెడికల్ కౌన్సిల్,ఏర్పాటు చేసి పార్లమెంటులో చట్టం చేయటం ములంగా కార్పోరేట్,ప్రైవేట్ ఆసుపత్రులన్ని దిని పరిధిలోకి రావటం వలన ఆసుపత్రులలో మేరుగైన చికిత్సలు, ఎద మద్యతరగతి ప్రజలకు వైద్యం సౌకర్యర్థంగా ఉంటుదన్నారు. అదేవిదంగా దేశవ్యాప్తంగా 2.9లోల మంది వైద్యుల జాతీయ మేడికల్ కౌన్సిల్ ఏర్పాటు చేసి పార్లమెంటులో చట్టం చేయటం వైద్యుల వృత్తికే సిగ్గుచేటాన్నారు.ఫిజుల నియంత్రణ చట్టం తీసుకువచ్చే విధంగా భవిష్యత్తులో తెలంగాన ప్రజాఆరొగ్య పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో అందొళన కార్యక్రమాలు చేపడుదామని హెచ్చరించారు. ఈకార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు కనకం నరేష్,రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వర్‌రావు, నాయకులు అజయ్,సురేష్,మోహన్,బాబు,తదితరులు పాల్గొన్నారు.

ప్లేక్సిని దహనం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

రామగుండం,జనవరి 01, మనంన్యూస్ ః బిజేపి అంతర్గం మండల కమిటి ఆధ్వర్యంలో రాయదండి పెద్దంపేట గ్రామ పంచాయితి పరిధిలోని ప్లేక్సిని గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి దహానం చేసారు. దింతో గమనించిన బిజేపి నాయకులు ఈ సంఘటనపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసారు. అయితే దినిపై పలువురు బిజేపి నాయకులు మాట్లాడుతూ... మాకు వస్తున్న ఆదరణను చూడలేకనే ఇలా ప్లేక్సిని దహానం చేసారని అన్నారు.

గ్రామ సమన్వయ కర్తల సమీక్షా సమావేశం

తిమ్మాపూర్‌మనం న్యూస్:ఎంపిపి కార్యాలయంలో ట్రైనింగ్ కలెక్టర్ ప్రావిణ్య అధ్యక్షతన సాక్షరభారత్ గ్రామ సమన్వయ కర్తల సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేషించి మాట్లాడుతూ గ్రామాలలో అక్షరాస్యతతోనే అబివృద్ది చెందుతాయని అన్నారు.గ్రామాల్లో అక్షరాస్యత శాతం పెంచే భాద్యత గ్రామ కోఆర్డినేటర్‌లదేనని ప్రతీ సమన్వయ కర్త అక్షరాస్యత కార్యక్రమాలపై భాద్యత వహించాల్సి ఉంటుందని ట్రైని కలెక్టర్ ప్రావిణ్య అన్నారు.ఉపాధి హమి పథకంలోని క్షేత్రస్థాయి సహయకులను ఉద్దేషించి హరితహరంలో చనిపోయిన మొక్కల స్థానంలో జనవరి 6వ తేది వరకు మొక్కలు నాటించాలని సూచించారు.ప్రతీ ఒక్కరు హరితహరంలో భగస్వామ్యులవ్వాలని కోరారు.అనంతరం కేకు కట్ చేసి నూతన సంవత్సరం వేడుకలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి భూడిద ప్రేమలత,ఎంపిడీవో పవన్‌కువూర్,ఇవోపిఆర్‌డి స్వాతి,సుపరిండెట్ రాధ,ఏవో మమత,ఎపివో రాద,ఎపియం రామ్మోహన్,ఎంసివో సంతోష్‌రెడ్డి ,సర్పంచ్‌లు,ఎంపిటీసిలు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జోషి

జగిత్యాల, జనవరి 02 (మనం న్యూస్): జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేసి, త్వరిత గతిన పూర్తిచేయాలని ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి నీటిపారుదల ఎస్‌కే జోషి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా జిల్లా కలెక్టర్ శరత్‌తో భూసేకరణ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారిగా చేపడుతున్న ప్రాజెక్టుల వివరాలు, ఎంత మేర భూసేకరణ ఆవశ్యకత ఉంది, ఎంత మేర నిధులు ఆవశ్యకత ఉన్నది నివేధిక వెంటనే సమర్పించాలన్నారు.ఇంతవరకు కెటాయించిన నిధుల వినియోగ దృవీకరణ పత్రాలు వెంటనే సమర్పించాలన్నారు. భూసేకరణకు సంబందించి ఒకటి నుండి మూడు నివేదికలు వెంటనే సమర్పించాలన్నారు.నివేధిక 1లో జిల్లా కలెక్టర్‌చే భూసేకరణ ప్రక్రియపై నిధుల వినియోగంపై నివేధిక, 2లో సంబందిత ప్రాజెక్టుకు సంబందించి ఛీఫ్ ఇంజనీర్‌చే నివేధిక, నివేధిక 3లో నిధుల వినియోగంపై దృవీకరణ విషయాన్ని పొందుపరచాలన్నారు. కలెక్టర్‌లు నిరంతర సమీక్షలు నిర్వహించి, సేకరణను వేగవంతం చేయాలని అన్నారు.మార్చ్ 2018 నాటికి ఖచ్చితంగా ఎంత మేర నిధులు కావాలో సమర్పించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ జిల్లాలో రంగదాముని పల్లె ప్రాజెక్టుకు 12.31 ఎకరాలు, బొల్లికుంట ప్రాజెక్టుకు 21.18 ఎకరాలు, రాంసాగర్ ప్రాజెక్టుకు 22.18 ఎకరాలు, రాజేశ్వర్‌రావు పేట పంప్‌హౌజ్‌కు 16.35 ఎకరాలు భూ సేకరణ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. బోర్నపల్లి ప్రాజెక్టుకు 8.31 ఎకరాలు, రోళ్ళవాగు ఆధునీకరణకు 193.05 ఎకరాలు సేకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఎస్సారెస్పీ ప్యాకేజ్ 1కింద 116.02 ఎకరాలు, ప్యాకేజ్ 3 కింద 212 ఎకరాలు భూసేకరణ విషయమై సర్వే ప్రక్రియ పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. రోళ్ళవాగు ఆధునీకరణ, ఎస్సారెస్పీ 1,2 ప్యాకేజీల కింద మొత్తం 541.25 ఎకరాల భూసేకరణ కు రూ. 58 కోట్ల నిధుల ఆవశ్యకత ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసీ రాజేశం, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడుపకూడదు



కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి

కరీంనగర్ బ్యూరో,మనం న్యూస్: మద్యం సేవించి వాహనాలు నుడుపకూడదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ విబి కమాలాసన్‌రెడ్డి అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపడం వల్ల కుటుంబ యజమాని ప్రమాదాలకు గురై పలు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని చెప్పారు.నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడిన మందుబాబులు,వాహనాలు నడిపిన మైనర్ బాలలకు వారి కుటుంబసభ్యుల సమక్షంలో పోలీస్ కమీషనర్ వాబి కమాలాసన్‌రెడ్డి మంగళవారం నాడు కమీషనరేట్ కేంద్రంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే పోలీసులు పట్టుకుంటారని తేలిసికూడా వాహనాలు నడుపడం సరైంది కాదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, కొందరు మృతిచేందుతుండగా,మరి కొందరు క్షతగాత్రులుగా మారి జీవచ్చవాలుగా మిగిలిపోతున్నారని చెప్పారు.ప్రమాదాల నియంత్రణ కొసమే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖిలను కొనసాగిస్తున్నామని పేర్కోన్నారు.కమీషనరేట్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు 850 మందికి పైగా జైలుశిక్షలు విధించబడ్డాయని తెలిపారు.మద్యం పేవించి వాహనాలు నడిపే సంఘటనలు పునారావృతం కాకుడదని చెప్పారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ మూడవ సారి పట్టుబడిన వారి లైసెన్సుల రద్దుకు సిఫారసు చెస్తామని చెప్పారు. ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులు,విద్యార్థులు పట్టుబడినట్లయితే సంబంధితశాఖలు, సంస్థలకు సమాచారం తేలియజేస్తామని తెలిపారు.మైనర్ బాలలకు వాహనాలిచ్చినట్లయితే సదరు వాహనాల యజమానులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.మైనర్ బాలలు వాహనాలు నడిపి వ్యక్తుల మృతికి కారకులైనట్లయితే వాహనాల యజమానులపై హత్యనేరం నమోదుచెస్తామని హెచ్చరించారు.పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు చేయాల్సిన అవసరం లేకుండా అన్ని వర్గాల ప్రజల సౌకార్యర్థ హాక్ఐ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.స్మార్ట్‌ఫోన్ కలిగిఉన్న ప్రతి పౌరుడు హాక్ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన మందుబాబులతో ఇలాంటి చర్యలు పునారావృతం కానీయమని ప్రతిజ్ఞ చేయించారు. అడిషనల్ డిసిపి పి సంజీవ్‌కుమార్,ఎసిపి పి వెంకటరమణ,ఇన్స్‌పెక్టర్లు తుల శ్రీనివాసరావు, మహేష్‌గౌడ్, విజయ్‌కుమార్,సదానందం,ఆర్ఐ జానీమియా తదితరులు పాల్గోన్నారు.

సిసి కెమెరాలకు 50 వేల విరాళం...

నేను సైతం కార్యక్రమంలో భాగంగా సిసి కెమెరాల ఏర్పాటు కోసం తెలంగాణ వైన్స్ యజమానులు జితేందర్‌రెడ్డి,రాజులు 50వేల రూపాయల చెక్కును మంగళవారం నాడు పోలీస్ కమీషనర్ విబి కమాలాసన్‌రెడ్డికి అందజేశారు.ఈకార్యక్రమంలో అడిషనల్ డిసిపి పి సంజీవ్‌కుమార్,ఎసిపి పి వెంకటరమణ,టుటౌన్‌ఇన్స్‌పెక్టర్ మహేష్‌గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

పెద్దపల్లి ఇంఛార్జి కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కర్ణన్



పెద్దపల్లి ప్రతినిధి,మనం న్యూస్: పెద్దపల్లి జిల్లా ఇంచార్జి కలెక్టర్‌గా ఆర్.వి కర్ణన్ మంగళవారం పదవి బాధ్యతలు చెపట్టారు. పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా,ఇంచార్జి కలెక్టర్‌గా పనిచేసిన ఎస్.ప్రభాకర్‌రెడ్డి డిసెంబర్31న పదవి విరమణ పోందారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆర్.వి కర్ణన్‌ను పెద్దపల్లి జిల్లా కలెక్ట్ ర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.ఆదివారం మంచి ర్యాల్‌లోని తన కార్యలయం నుండే ఆన్‌లైన్‌ద్వారా చార్జీ తీసుకున్న కర్ణన్ మంగళవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు.పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా ఆదనపు బాధ్యతలు తీసు కున్న కర్ణన్‌ను,ఐడిసి చెర్మెన్ ఈదశంకర్‌రెడ్డి,స్థానిక మున్సిపాల్ చెర్మెన్ ఎల్.రాజయ్య తదితరులు కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మిషన్ భగీరథ పనులు వేగవంతం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

జగిత్యాల టౌన్, జనవరి 02 (మనం న్యూస్): మిషన్ భగీరథ పనులను వేగవంతంచేసి నిర్ణీత గడువలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా॥ ఎ.శరత అన్నారు. మంగళవారం కలెక్టర్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పైప్‌లైన్, తాత్కాలిక కనెక్షన్ పనులు ఈనెల 15లోగా పూర్తి చేయాలన్నారు.చిన్న పంప్‌సెట్లకుగాను ఒక పంప్‌సెట్ అందినట్లు ఆయన తెలిపారు.6పంప్ సెట్లలో 4 వర్కింగ్ పంప్ సెట్టుగాను, స్టాండ్‌బై పంప్‌సెట్‌లుగాను వినియోగిస్తున్నారన్నారు.ఇంట్రా విలేజ్ పైప్‌లైన్ పనులన్నీ వెంటనే పూర్తి చేయలన్నారు. రూ. 5 లక్షలలోపు పనులన్నీ కాంట్రాక్టర్‌లు అప్పగించినట్లు 5 లక్షలపైబడి 325 పనుల్లో 305 పనులు కాంట్రాక్టర్‌లకు అప్పగించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 1866.80 కిమి మేర పైప్‌లెన్‌ల ఏర్పాటు జరగాలన్నారు.పైప్‌లైన్‌ల ఏర్పాట్లు మార్చి కల్లా ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు.ఎన్ని కిలోమీటర్లకు పైప్‌లైన్ సామాగ్రి అందినట్లు, ఇంకను రావాల్సిన సామాగ్రి విషయమై నివేధిక సమర్పించాలన్నారు. జిల్లాలో 329 ఓహెచ్‌ఎస్‌ఆర్ నిర్మాణాలకు గాను 152 నిర్మాణాలను కాంట్రాక్టర్‌లకు అప్పగించినట్లు, 187 ఓహెచ్‌ఎస్‌ఆర్‌ల నిర్మాణాలు గ్రౌడింగ్ చేసినట్లు ఆయన తెలిపారు.అగ్రిమెంట్ చేసుకుని నిర్మాణ గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌లకు నోటీసులు జరీచేయాలన్నారు.మిషన్ భగీరథ కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమం కావున అధికారులు వ్యక్తిగత శ్రద్దతో పనులు పూర్తిచేయాలన్నారు.ఈ సమీక్షసమావేశంలో మిషన్ భగీరథ ఈఈ జ్ఞాన్‌కుమార్, ఆర్‌డబ్లూఎస్ ఈఈ రాందర్, డీఈలు పాల్గొన్నారు.